# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

శనివారం 24, జూన్ 2023 16 పేజీలు


## భగవంతుడి కృపతోనే మానవ జన్మ లభిస్తుంది



16లో...

### 9 సంవత్సరాల బిజెపి పాలనలో

# దేశం ఎంతో అభివృద్ధి

**ప్రపంచ దేశాలు మోడీ పాలనను గర్విస్తున్నాయి**

**ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాలనలో దేశంలో పెరిగిన ఐక్యత**

**నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్**



2లో...

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తొమ్మిది సంవత్సరాల బిజెపి పాలనలో దేశం ఎంతో అభివృద్ధి చెందిందని నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ పేర్కొన్నారు. మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ 9 సంవత్సరాల పరిపాలన గురించి నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ వివరిస్తూ జగిత్యాల పట్టణంలోనూ వివిధ వార్డుల్లో కొందరు వ్యక్తులను కలిశారు.

## ఈవీఎంల ఎఫ్ఎల్‌సి సక్రమంగా జరగాలి

- ఈవిఎంలతో మాక్ పోల్ నిర్వహణ - ఇంచార్జ్ కలెక్టర్ నవీన్ నికోలస్



2వ పేజీలో...

### వైద్యులు సమయపాలన పాటించి మెరుగైన

# వైద్య సేవలు అందించాలి

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి లలితాదేవి**




2వ పేజీలో...

**జమ్మికుంట, ప్రభాత వార్త:** వైద్యులు సమయపాలన పాటించి మెరుగైనా వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి లలితాదేవి అన్నారు.







# ముఖ్యమంత్రి కేసీఆర్‌పై.. ఎమ్మెల్యే ఈటల అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి

**- మీరు బుగ్గకారులో తిరిగినప్పుడు ఆ పెట్రోలు ప్రజలది కాదా..?**



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యంలో పరిపాలన నడుపుతున్న నేతలు ప్రజలు శిస్తుల రూపేన చెల్లిస్తున్న సొమ్ముతోనే కారులలో ప్రయాణిస్తారే తప్ప ఎవరు తమ సొంత జేబులో నుండి డబ్బుతీసి ఖర్చు పెట్టరన్న విషయాన్ని మాజీ మంత్రి, బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ నెమరువేసుకోవాలని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు తీవ్రంగా దుయ్యబట్టారు. గురువారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యలయంలో ఈటల రాజేందర్ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుపై మాట్లాడిన అనుచిత వ్యాఖ్యాలు బేషరతుగా వెనక్కి తీసుకోవాలని చైర్మన్ రాజేశ్వర్‌రావు డిమాండ్ చేసారు. గడచిన 9సంవత్సరాల కాలంలో ఏడున్నర సంవత్సరాలు మంత్రి హోదాలో ఈటల రాజేందర్ బుగ్గకారులో తిరిగినప్పుడు ఆయన వాహనాలలో పోసుకున్న పెట్రోలు ప్రజలది కాదా..? మీ జేబులో నుండి డబ్బులు పెట్టారా.. అంటూ చైర్మన్ సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పడక ముందు, తెలంగాణ ఏర్పడిన తర్వాత తెలంగాణ రాష్ట్రం యొక్క స్థితిగతులను ఈటల రాజేందర్ నెమరు వేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ సూచించారు. అధికారంలో ఉండి ప్రజలకు సేవచేసే నాయకులు ప్రజల సొమ్ముతోనే పరిపాలన కొనసాగిస్తారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఈటల రాజేందర్ కొనసాగుతున్న బిజెపి ప్రభుత్వం తెలంగాణకు చేసింది ఏముందో తెలపాలని, దేశంలోని అతిపెద్ద ప్రాజెక్టు అయిన కాళేశ్వర ప్రాజెక్ట్‌కు జాతీయ హోదా కలిపించలేదని, తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టడం జరిగింది. మీరు కొనసాగుతున్న బిజెపి పార్టీ పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు కనీసం పెట్టలేదని రాజేశ్వర్ రావు గుర్తు చేసారు. తెలంగాణ నడిబోడ్డున 125 అడుగుల డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర విగ్రహాన్ని ప్రతిష్టించడం జరిగిందన్నారు. ఎలక్షన్ కోసం దళితబంధు అన్నారు. మీ ఉప ఎన్నికల అనంతరం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోనే 1800 యూనిట్లను ఇచ్చిన విషయాన్ని చైర్మన్ గుర్తు చేసారు. దళిబంధులో ఇచ్చిన వాహానాలను ఎమ్మెల్యే హోదాలో మీరు ప్రారంభించిన సంఘటనలు కోకొల్లలని గుర్తు చేసారు. దళితులకు ఇచ్చిన 10లక్షల రూపాయలలో తెలంగాణ దళితులకు ఏమైన సహాయం చేసిందా..? అని ప్రశ్నించారు. ఈటల రాజేందర్‌కు దమ్మూంటే ప్రధాని మోడి వద్ద నుండి దళితులకు రెండేసి లక్షల రూపాయల చొప్పున ఇప్పించండి అంటూ రాజేశ్వర్ రావు సవాల్ విసిరారు. ముఖ్యమంత్రిపై ఇష్టానుసారంగా మాట్లాడడం తల్లిపాలు తాగి రొమ్ము గుద్దడమే అవుతుందన్నారు. రాజకీయాలలో ఈటల రాజేందర్ పుట్టిపెరిగింది. బిఆర్ఎస్ పార్టీలోనే అన్న విషయం నెమరవేసుకోవాలన్నారు. లెఫ్ట్ భావాలు అని చెప్పుకునే ఈటల రాజేందర్ ఈరోజు భావాలను తుంగలో తొక్కి రాజకీయ మనుగడ కోసం మతతత్వ పార్టీలతో చేతులు కలిపి ఇష్టానుసారంగా మాట్లాడడం సరికాదన్నారు. ముఖ్యమంత్రి నామినేటెడ్ పదువులు ఇచ్చిన వారందరు సైకోలని ఈటల రాజేందర్ ఇప్పటికే పలుమార్లు ఎగతాళి చేసారు. ఒకనాడు మీకు రెండు సార్లు మంత్రి పదవి ఇచ్చారు. మీరు కూడా సైకోలుగా మారారా.. అంటూ మున్సిపల్ చైర్మన్ ఈటల రాజేందర్‌పై ఘాటుగా విమర్శలు చేసారు. ఇప్పటికైనా సిఎం కేసీఆర్‌పై అనుచిత మాటలు మాట్లాడడం మానుకోవాలని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్నకోటి, సింగిల్‌విండో చైర్మన్ పొనగంటి సంపత్, పది మందికి పైగా మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ఆర్జీత్రీ జీఎం ను సన్మానించిన రామగిరి పాత్రికేయులు



**రామగిరి-ప్రభాతవార్త:** ఆర్జీత్రీ ఏరియా జనరల్ మేనేజరుగా నూతనంగా పదవి భాద్యతలను చేపట్టిన ఎన్.సుధాకర్ రావును రామగిరి ప్రెస్ క్లబ్ అద్యక్షుడు బొల్లవరం విజయానందరావు ఆద్వర్యంలో శుక్రవారం రోజు జీఎం కార్యాలయంలో ఆర్జీత్రీ నూతన జీఎం గారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామగిరి పాత్రికేములు బొల్లవరం వాసుదేవరావు, ఇల్లందుల నాగరాజు, కోండ్ర సుకుమార్, నేరెళ్ళ ప్రదీప్, జెట్టవేన సంతోష్ పాల్గొన్నారు.

## ఘనంగా శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి

**తిమ్మాపూర్:** మండలంలోని కొత్తపల్లి గ్రామంలో శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి ని పురస్కరించుకొని బిజెపి మండల అద్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి ఆద్వర్యంలో వర్ధంతి వేడుకలు ఘనంగఆ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్రోజు లక్ష్మణ్, బిజెవైయం అద్యక్షులు గడ్డం అరుణ్, మార్క నరేష్, మామిడి బాబు, జెల్ల విజయ్, గడ్డం సతీష్. సుంక పోచయ్య, ఎల్కతుర్తి రాజయ్య, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎంల ఎఫ్ఎల్‌సి సక్రమంగా జరగాలి

మొదటి పేజి తురువాయి..

**కరీంనగర్ ప్రభాతవార్త:** రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు ఈవీఎంల ఫస్ట్ లెవల్ చెప్ సక్రమంగా జరగాలని ఇంచార్జ్ కలెక్టర్ నవీన్ నికోలస్ అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల దృశ్యా శుక్రవారం ఈవీఎం గోడౌన్‌లో ఫస్ట్ లెవల్ చెకప్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న ఇంచార్జి కలెక్టర్ నవీన్ నికోలస్ మాట్లాడుతూ.. వివిధ రాజకీయా పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోడౌను తెరిచి ఈవిఎంల ఫస్ట్ లెవెల్ చెకింగ్(ఎఫ్ఎల్‌సి) నిర్వహించడం జరుగుతుందని, ఈవిఎంల ఎఫ్ఎల్‌సిని పరిశీలించడానికి ఈసిఐఎల్ నుండి 15 మంది ఇంజనీర్ల బృందం జిల్లాకు రావడం జరిగిందని పేర్కొన్నారు. వీరి సమక్షంలో ప్రతిఒక్క ఈవిఎంతో 96 ఓట్లతో మాక్ పోల్ నిర్వహించడం జరుగుతుందని, ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే తెలియజేయాలని ఇంచార్జ్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్, కలెక్టరేట్ ఈవో జగత్ సింగ్, డిప్యూటీ తహసిల్దార్(ఎలక్షన్) తహసీన్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు టిఆర్ఎస్ సత్తినేని శ్రీనివాస్, కాంగ్రెస్ ఎం.మోహన్, బీజేపీ నాంపల్లి శ్రీనివాస్, బీఎస్పీ జ.అనిల్‌కుమార్, ఎంఐఎం అమీన్, టిడిపి కళ్యాణపు ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.

# చినుకు పడుతుంది.. విత్తనాలు విత్తుతున్నారు



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** ఈ ఖరీఫ్ సీజన్‌లో ఋతుపవనాల ప్రభావం తక్కువగా ఉండి, ఇప్పటికే 15-20 రోజులు విత్తనాలు విత్తుకోవడం ఆలస్యం అయిందని రైతులు వాపోతున్నారు. నైఋుతి ఋతుపవనాలు గత 24గంటలుగా తుంపరలు అక్కడక్కడ పడుతుండడంతో హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట, హుజురాబాద్, ఇల్లందకుంట, కమాలాపూర్, వీణవంక మండలాల పరిధిలో అప్పటికే దుక్కులను దున్నుకుని సిద్దం చేసుకున్న రైతులు పత్తి విత్తనాలను నాటుడం శుక్రవారం ప్రారంభించారు. గత 20రోజుల క్రితం వ్యవసాయ బావుల వద్ద రోహిణి కార్తి మొదట్లోనే రైతులు వరినాలు మల్లు అలికారు. ఈ వర్షాలు కురిసిన కురవకపోయిన ఈ 10 రోజులలో సన్నరకం, దొడ్డురకం వరి వంగడాలను రైతులు నారుపోయవల్సిందేనని చెబుతున్నారు. పత్తి విత్తనాలు జూలై 20వతారీఖు లోపే విత్తుకోవాలని కంది ఆగష్టు 15వ తారీఖులోపు, సోయ, చిక్కుడు జూన్ నెలకరు వరకు మొక్కజొన్న, పెసర, మినుములు జూలై 15వరకు విత్తనాలు విత్తుకోవచ్చని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నారు. ఆముదాలు, సన్‌ఫ్లవర్, ఉలవలు జూలై 31వరకు సాగుచేసుకోవచ్చని వరినార్లు పోసే రైతులు స్వల్పకాలిక వరి రకాలను ఎంచుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచనలు చేస్తున్నారు. ఏదిఏమైనప్పటికి ఇప్పటికే 20శాతం రైతులు వ్యవసాయ బావుల వద్ద సన్నరకం వరి వంగడాలను నారుమల్లు పోసారు. రానున్న వారం రోజుల్లో గట్టిగా నాలుగు వర్షాలు పడుతే పదిరోజుల వ్యవధిలో లక్షలాది ఎకరాలలో పత్తి విత్తనాలు నాటడానికి రైతులు ఇప్పటికే విత్తనాలు సమకూర్చుకుని ఎదురుచూస్తున్నారు.

## 9 సంవత్సరాల బిజెపి పాలనలో దేశం ఎంతో అభివృద్ధి

మొదటి పేజి తురువాయి..

ఇందుకు సంబంధించి ప్రధానమంత్రి నరేంద్రమోడీ 9 సంవత్సరాల పరిపాలన గురించి రూపొందించిన కరపత్రాలను ఎంపి ధర్మపురి అరవింద్ విలేకరులతో మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ 9 సంవత్సరాల పరిపాలనలో ప్రజాకర్షిత, ప్రజా సంక్షేమ పథకాలు, ఆర్థికాభివృద్ధి, దేశవిదేశాల్లో భారతదేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కోసం చేసిన కృషి, దేశ రక్షణ, విదేశి వ్యవహారాలు తదితర అభివృద్ధి అంశాలతో కూడిన కరపత్రాలను పట్టణంలోని పలువురు వ్యక్తులను కలిసి అందజేసి వివరించడం జరిగిందన్నారు. మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లే కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు పైడిపల్లి సత్యనారాయణరావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా. భోగ శ్రావణి, బిజెపి నాయకులు డా. ఎడమల శైలేంధర్‌రెడ్డి, కొక్కు గంగాధర్, పన్నాల తిరుపతిరెడ్డి, జిల్లా యువమోర్చా అధ్యక్షులు రెంటం జగదీష్, చింత అనిల్, బిజెపి నాయకులు, యువమోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కోరుట్ల నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగరడం ఖాయం : ఎంపీ అరవింద్

**నరేంద్రమోదీ నాయకత్వంలో కమలం పువ్వు వికసిస్తుంది**

**కోరుట్ల, ప్రభాతవార్త:** కోరుట్ట నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలిచి, బీజేపీ జెండా ఎగురవేయడం ఖాయమని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ అన్నారు. పట్టణంలోని కటుకం సంగయ్య పంక్షన్ హాల్‌లో మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ అరవింద్ మాట్లాడుతూ ఇందూరి పార్లమెంట్‌లో బీజేపీ బలమైన పార్టీగా ఆవిర్భవించిందన్నారు. భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు సామ ప్రకాష్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా సీనియర్ నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. జమ్మూకాశ్మీర్‌కు భారతదేశంలో అంతర్భాగంగా భావించాలా, ప్రత్యేక ప్రతిపక్తి ఉండకూదని, ప్రత్యేక ప్రధాని ఉండకూడదని కోట్లాడి పదవులకు రాజీనామా చేసి, ఆర్టికల్ 370వ్యతిరేకంగా కోట్లాడి ప్రాణాత్యాగం చేసిన గొప ్ప నాయకుడు ప్రకాష్ ముఖర్జీ అన్నారు. ప్రకాష్ ముఖర్జీ వేసిన బీజంతో దేశ ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలో, రామమందిర నిర్మాణంతో కరసేవకుల కల సైతం నెరవేరిందన్నారు. ప్రధాని మోదీ ప్రభుత్వం వ్యవసాయానికి పెద్ద పీట వేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామీణ సడక్ యోజన పథకం కింద రూ. 11.50కోట్లతో కోరుట్ల పట్టణంతో పాటూ నియోజకవర్గంలో రోడ్లు వేయించామని, రూ. 34కోట్లతో చెక్ డ్యామ్‌లు నిర్మించామన్నారు. ప్రజల సంక్షేమం కోసం శ్రమించే వారికి పార్టీ నిరంతరం గుర్తింస్తుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు పైడిపల్లి సత్యనారాయణరావు, రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాంబారి ప్రభాకర్, సురభి నవీన్, మాజీ జడ్పీటీసీ సునీతవెంకట్‌లతో పాటూ బీజేపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వైద్యులు సమయపాలన పాటించి మెరుగైనా వైద్య సేవలు అందించాలి

మొదటి పేజి తురువాయి..

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితాదేవి జమ్మికుంట సామాజిక ఆరోగ్య కేంద్రంలో చల్లూరు, వీణవంక, ఇల్లందకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైధ్యాధికారులు ఆరోగ్య శాఖ సిబ్బందితో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి లలితాదేవి మాట్లాడుతూ.... పల్లె దవాఖానా వైధ్యాధికారులందరూ సమయపాలన పాటించాలని, పనిచేయని ఏఎన్ఎం లను సరేండర్ చేసి జీతాలను అపుతామని, డిప్యూటి డిఎం హెచ్ఓ ఆఫీస్ మానిటరింగ్ సూపర్‌వైజర్స్ వాళ్ళకు కేటాయించిన పిహెచ్‌సిలో అన్ని కార్యక్రమాలను సరిగా అమలు చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో మాత్రమే ప్రసవాలు జరిగేలా చూడాలని, ప్రైవేటు ఆసుపత్రులలో ప్రసవాలను జరగకుండా చూడాలని అన్నారు. అలాగే న్యూట్రిషియన్ కిట్ ఇవ్వడం జరుగుతుందని, కేసీఆర్ కిట్ కూడా అందివ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చందు, డిప్యూటి డిఎంహెచ్ఓ హుజురాబాద్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైధ్యాధికారులు డాక్టర్ అరుణ, డాక్టర్ వరుణ, డాక్టర్ తులసీదాస్, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్స్ సాజిద్, డిస్టిక్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్, హెల్త్ ఎడ్యుకేటర్స్ మోహన్ రెడ్డి, అశోక్, హెచ్ఈవో రమేష్, సూపర్‌వైజర్స్, ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి

**- నెహ్రూ యువకేంద్ర జిల్లా కో ఆర్డినేటర్ వెంకటరాంబాబు**

చొప్పదండి ప్రభాతవార్త:



గ్రామాల్లో ప్రతి ఇంట్లో తప్పనిసరిగా ఇంకుడు గుంతలు నిర్మించుకుని భవిష్యత్ తరాలకు నీటి కొరత లేకుండా చూడాలని నెహ్రూ యువకేంద్ర జిల్లా కో ఆర్డినేటర్ వెంకటరాంబాబు కోరారు. ఈ మేరకు సోమవారం మండల పరిధిలోని భూపాల పట్నం, రుక్మాపూర్, చాకుంట, కొలిమికుంట గ్రామంలో నెహ్రూ యువకేంద్ర ఆధ్వర్యంలో జలశక్తి అభియాన్ క్యాచ్‌ది రేన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వెంకటరాంబాబు మాట్లాడుతూ గ్రామ ప్రజలు, యువజన సంఘాల సభ్యులు సమన్వయంతో జలశక్తి అభియాన్‌ను విజయ వంతం చేయాలని కోరారు. నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాల్లో నీటి నిర్వహణ కల్పించేందుకు ప్రజలను చైతన్యం చేయాలని అన్నారు. వర్షపు నీటిని ఒడిసి పట్టేందుకు అనేక కార్యక్రమాలు తీవ్ర నీటి ఎదుర్కొంటున్న ప్రాంతాలలో భూగర్బ జలాలు పెంపొందించుటకు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పతిష్టంగా తీసుకుంటున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా మండల ప్రజలను కోరారు. గ్రామీణ ప్రాంత ప్రజలు నీటి వినియోగంపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్య క్రమంలో యువజన సంఘాల సభ్యులు చల్ల అనూష్, రాకేష్, సాయి, రాజు, సంపత్, కళా కారులు వడ్లకొండ అనిల్, వల్లాల వాణి, కామెన శ్రీనివాస్, మామిండ్ల పద్మవతి, గసికంటి సంధ్య, కంసాని ఉదయ సుమింద మౌనిక, కొంకటి తిరుపతి, దేవుని శ్రీతని గుండెల్లి కొమల, దొగ్గల రాజు, రావుల తిరుపతి, మహ్మద్ అసియా, రావుల సాయికుమార్, శనిగరం బాబీ, బైకి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ప్రభుత్వ ఉపాధ్యాయుల చేయూత

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని కాట్నపల్లి గ్రామానికి చెందిన పాలకుర్తి చరణ్ గత కొద్ది రోజుల క్రిందట చొప్పదండి పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి కుటుంబనికి కాట్నపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు చేయూతను అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ మేరకు ఉపాధ్యాయ బృందం ఐదువేల రూపాయల నగదును మృతుని తల్లికి అందజేశారు. చరణ్ మృతిపట్ల వారు దిగ్భ్రాంతిని వ్యక్తం చేసి సంతపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోదాని రవీందర్, ఉపాధ్యాయులు పుదరి లక్ష్మణ్, నాగుల రవీందర్, మూల సునిత, నర్సింగోజు శ్రీనివాసచారి, రాచకట్ల రాజ్‌కుమార్, దూలం చంద్రశేఖర్‌గౌడ్, సిహెచ్ చంద్రశేఖర్, ఫార్జాన, బాలరాజు, యాకుబ్‌పాషా, కాల్వ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ ఇన్నోవేషన్ చాలెంజ్ తుదిదశ పోటీలకు సైనిక్ స్కూల్ విద్యార్థుల ఎంపిక

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని రుక్మాపూర్ సైనిక పాఠశాల విద్యార్థులు తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న స్కూల్ ఇన్నోవేషన్ చాలెంజ్ తుదిదశ పోటీలకు ఎంపికయ్యారని సైనిక్ స్కూల్ ప్రిన్సిపాల్ సి.హెచ్. లచ్చయ్య డైరెక్టర్ పి.ఆర్. రవికుమార్‌లు తెలిపారు. ఈ మేరకు సైనిక్ స్కూల్‌కు చెందిన కె. నరేష్ 10వ తరగతి, కె. హోమ్‌రాజ్ 10వ, జి. విలోహిత్ 9వ, కె.ప్రజ్ఞాన్ విశ్వాస్ 8వ తరగతి బృందం తయారు చేసిన ప్రాజెక్టు గ్రాంట్ ఫినాలె పోటీలకు ఎంపికైంది. రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ స్కూల్ ఇన్నోవేషన్ చాలెంజ్ స్వీకరించిన 13670 ఆలోచనలో 70 మాత్రమే తుదిపోటీకి ఎంపిక చేశారు. వాటిలో రుక్మాపూర్ సైనిక్ స్కూల్ విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టు ఏకాక్ హెల్మెట్ ఎంపిక కావడం గర్వకరణమని వారు తెలిపారు. ఈ ప్రాజెక్టు ఎంపికలో తయారు చేయడంలో పాఠశాలకు చెందిన ఉపాధ్యాయిని గౌతమి క్రిష్ణకుమారి గైడ్‌గా వ్యవహరించి వారి ప్రతిభకు వారి సృజనత్మకతను వెలికి తీసి విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ ప్రాజెక్టు ఉద్దేశం హెల్మెట్ దరించిన వాహ‌న దారుడికి ప్రమాదం జరిగినప్పుడు అతని లైవ్ లోకేషన్‌తోపాటు ఆక్సిడెంట్ అలార్టు మేసేజ్, హస్పి టల్‌కు, పోలీస్‌స్టెషన్‌కు, ఎమర్జెన్సీ కాంటాక్టు నెంబరుకు మేసెజ్ వస్తుంది ఈనెల 19నుండి 21 వరకు తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ ఆపెక్స్ బ్యాంకు, కో ఆపరేటివ్ ట్రైనింగ్ ఇన్‌స్టూట్ రాజేంద్రనగర్ హైద్రాబాద్‌లో మూడు రోజుల పాటు నిర్వహించిన బూట్ క్యాంపు గ్రాండ్ ఫినాలె కార్య క్రమంలో వీరు పాల్గొని ఆకట్టుకునే విదంగా ప్రాజేక్టును ప్రదర్శించి పలువురు ప్రశంసలు పొందారు. ఈ సందర్బంగా విద్యార్థులకు గైడ్‌గా వ్యవహరించిన ఉపాధ్యాయిని గౌతమిక్రిష్ణ కుమారిని సైనిక్ స్కూల్ డైరెక్టర్ పి.ఆర్. రవికుమార్, ప్రిన్సిపాల్ సి.హెచ్. లచ్చయ్యలు ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు.

# ఆరోగ్యలక్ష్మిని తనికి చేసిన ఎంపిపి

చొప్పదండి ప్రభాతవార్త:




పట్టణంలోని కమ్యూనిటి హెల్త్ సెంటర్‌లో ప్రతిష్టాత్మకంగా చెపడుతున్న ఆరోగ్య లక్ష్మి కార్యక్రమాన్ని ఎంపిపి చిలుక రవీందర్ శుక్రవారం ఆకస్మికంగా తనికి చేసి పర్యవేక్షించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గర్బిణి స్త్రీలకు అన్ని రకాల పరీక్షలు ఉచితంగా చేసి మంచి పోషక ఆహారాన్ని అందించడం హర్షనియమన్నారు. ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్బంగా ఆయన గర్బిణీ స్త్రీలకు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించారు .ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ స్వరూప, మెడికల్ ఆఫీసర్ డా. రమాదేవి, సి.హెచ్.ఒ ప్రసాద్, పలువురు వైద్య సిబ్బంది అంగన్‌వాడి సిబ్బంది పాల్గొన్నారు.

# అక్షయ పాఠశాల విద్యార్థి నవోదయకు ఎంపిక

**- విద్యార్థినిని అభినందించిన ఎస్సై ఉపేంద్రచారి**

చొప్పదండి ప్రభాతవార్త:



దక్షిణ భారత దేశంలో విద్యారంగంలో అగ్రగామిగా నిలిచిన చొప్పదండి జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరవ తరగతిలో ప్రవేశానికి మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామానికి చెందిన అక్షయ పాఠశాల విద్యార్థి ముద్దం ప్రసన్న ఎంపికయ్యారని పాఠశాల కరస్పాండెంట్ తమ్మిడి కనకరాజు, ప్రిన్సి పాల్ తమ్మిడి శ్రీమతి తెలిపారు. ఈ మేరకు చొప్పదండి ఎస్సై ఉపేంద్రచారి విద్యార్థి ముద్దం ప్రసన్నను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత పాఠశాలనుండి నవోదయకు ఎంపిక కావడం హర్షనియమని అన్నారు. విద్యార్థులు ప్రాథమిక దశలోనే నిర్దేశిత లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని ఉపాధ్యాయుల సూచనల మేరకు విద్యా రంగంలో రాణించి భవిష్యత్తులో స్థిరపడాలని సూచించారు. ఉపా ధ్యాయులకు తల్లిదండ్రులకు కీర్తిని గడించి పెట్టాలని కోరారు. ఈ కార్య క్రమంలో నవోదయ శిక్షణ ఉపాధ్యాయులు సాగర్, పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేల అసమర్దతతోనే గర్శకుర్తి మండల కేంద్రంగా ఏర్పడలేదు

**-టిపిసిసి అధికార ప్రతినిధి మేడిపల్లి సత్యం**

గంగాధర ప్రభాతవార్త:

మండల పరిధిలోని గర్శకుర్తి గ్రామం మండల కేంద్రంలో ఏర్పడక పోవడానికి కారణం ఇక్కడ అసమర్థత ఎమ్మెల్యేలే అని టిపిసిసి అధికార ప్రతినిధి చొప్పదండి నియోజక వర్గ ఇంచార్జ్ మేడపల్లి సత్యం అన్నారు. గర్శకుర్తి గ్రామం మండల కేంద్రం ఏర్పాటు చేయాంటూ గత 55 రోజులుగా కొనసాగుతున్న నిరాహార దీఒకు మద్దతు తెలిపారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ గర్శకుర్తి గ్రామానికి బౌగోళికంగా అన్ని హంగులతో మండల కేంద్రం ఏర్పాటుకు అర్హత కలిగి ఉంటుందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం మండల కేంద్ర ఏర్పాటులో నిర్లక్ష్యం చూపుతే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే మూడు నెలల్లో మండల కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇస్తున్నామని అన్నారు. ఈ కార్య క్రమంలో గంగాధర మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు పురమల్ల మనో హర్, రామిడి రాజిరెడ్డి, చిప్ప లావణ్య, చక్రపాణి, బట్టు లక్ష్మి, నారాయణ, రుద్ర మల్లేశం, శంకరయ్య, శ్రీదర్, గుండ రాజేశం, పాల్గొన్నారు.



# ప్రైవేటు పాఠశాలల దోపిడీని అరికట్టాలి...

**- మండల విద్యాధికారి కార్యాలయంలో వినతిపత్రం...**

వేములవాడ, ప్రభాతవార్త :



వేములవాడ పట్టణంలోని ప్రైవేటు పాఠశాలలో విద్యా సంవత్సరం ప్రారంభం నుండే విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన మొదలైంది. పట్టణంలో గల ప్రైవేటు స్కూళ్లలో విద్యార్థుల అవసరాలను వ్యాపారంగా విద్యను వ్యాపారంగా చేస్తున్న ప్రైవేటు పాఠశాలలు, ప్రతి స్కూల్లో బలవంతంగా అడ్మిషన్ ఫీజు, ప్రభుత్వ నియంత్రణ లేని ఫీజులు, యూనిఫామ్‌లు, బెల్టు పుస్తకాలు వారి వారి స్కూల్లో మాత్రమే కొనుగోలు చేయాలని పిల్లల ద్వారా తల్లిదండ్రులపై ఒత్తిడి చేస్తున్నారు. విద్యను విద్యాకు సంబంధించి జరుగుతున్న వ్యాపారలపైన చర్యలు తీసుకోగలరు. పేద మధ్య తరగతి జీవితాలతో విద్యపై జరుగుతున్న వ్యాపారాలను చూస్తే భయమౌతుంది కాబట్టి సంబంధిత అధికారులు ప్రైవేట్ స్కూల్‌లపై వెంటనే చర్యలు తీసుకోవాలని మండల విద్యాధికారి కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు నాగుల రాములుగౌడ్, కె.గోపాల్, విజయ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ ఉనికిని కాపాడిన కేకే ఎక్కడ... ఆ ఉనికినే కోల్పోయిన నివ్వెక్కడ..

**మండల కాంగ్రెస్ అధ్యక్షుడు**

**జలగం ప్రవీణ్**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రాజకీయ భవిష్యత్తు ఒక్కసారి చూసుకో ఆగయ్య కేకేకు వెన్నుపోటు పొడిచి కేటీఆర్‌కు టికెట్ ఇచ్చిన పార్టీ మీది కాదా అని ప్రశ్నించారు. ఉద్యమ ద్రోహులకు పట్టం కట్టిన చరిత్ర మీ బీఆర ఎస్ పార్టీది అని, జిల్లా ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన వ్యక్తి కేకే ఉద్యమ సమయంలో నువ్వు ఎక్కడున్నావో యాది చేసుకో అన్నారు. అరిగిపోయిన టేప్ రికార్డర్ ఎవరో ప్రజలందరూ గమనిస్తున్నారని, మీ అన్యాయాలను వారి మనసుల్లో రికార్డు




చేసుకుంటున్నారు అన్నారు. మీ కొడుక్కి ఎంబీబీఎస్ సీటు ఫ్రీగా ఇప్పించుకున్నవు కానీ మిగతా నిరుపేదల పిల్లల సంగతేంది, నీ మండలంలో 12 ఎకరాల భూమిని అన్యాయంగా కబ్జా చేసింది వాస్తవం కాదా అని మండిపడ్డారు. మీ మండలంలో సంపులో పడి పావ చనిపోతే కాంట్రాక్టర్‌ను బెదిరించి అతని దగ్గర డబ్బులు తీసుకున్నది వాస్తవం కాదా అన్నారు. నీతివంతమైన పాలన అందిస్తే ప్రజలు ఆదరిస్తారు..ఇలాంటి నీచపు పనులు చేస్తే కాదు అన్నారు. మేము విసిరిన సవాల్ స్వీకరించి రా దమ్ముంటే.. దమ్ముంటే ఎన్నికలకు మూడు నెలల ముందు వైన్స్ షాపులు బంద్ పెట్టి ఎలక్షన్లోకి రండి ఇంకోసారి కేకే మహేందర్‌రెడ్డిపై అవాకులు చెవాకులు పేలితే తీవ్ర పరిణామాలు ఉంటాయి, మరోసారి ఇలాంటి మాటలు మాట్లాడితే మీ అన్యాయాలను బయటపెడతాం, ప్రజాక్షేత్రంలో బుద్ధిచెబుతాం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్, లింగాల భూపతి, సుద్దాల శ్రీనివాస్, నెరెల్ల నరసింగం, శ్రీకాంత్, పర్శరాం, మునిగల రాజు, బాలు, బండి పర్శరాం, భరత్, సలీం, తిరుపతి, శ్యామ్, పయ్యావుల శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.




# కళ్యాణలక్ష్మీ చెక్కుల అందజేత

*కోరుట్ల, ప్రభాతవార్త*




పేదింటి ఆడపిల్ల పెళ్లి ఖర్చుల భారాన్ని తగ్గించి తల్లిదండ్రులకు ఆసరాగా నిలిచి కుటుంబానికి అండగా ఉండాలని ముఖ్యమంత్రి కేసీఆర్ కళ్యాణలక్ష్మీ పథకం ప్రవేశపెట్టారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్వకుంట్ల సంజయ్‌కుమార్ అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కారా ్యలయంలో కళ్యాణలక్ష్మీ పథకం కింద మంజూరైన రూ. 20లక్షల 2వేల 320ల చెక్కుల ను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలుస్తుందని, కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలతో ఎంతో మందికి ఆర్థిక లబ్ది చేకూరిందన్నారు. ఈ కార్య క్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనిల్, మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డమీది పవన్, ప్రధాన కార్యదర్శి గుడ్ల మనోహర్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, సీనియర్‌నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

# మిడ్ మానేరు ముంపు గ్రామాల త్యాగాలు వెలకట్టలేనివి...

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత కేకే మహేందర్‌రెడ్డి..**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి మండలంలోని చీర్లవంచ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండాను నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కేకే మహేందర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేకే మాట్లాడుతూ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, భవిష్యత్తులో బీఆర ఎస్‌కు ఓటమి తప్పదన్నారు. ఆరోగ్యశ్రీ రావాలన్నా, రైతు రుణమాఫీ జరగాలన్నా, పేదలకు ఇల్లు రావాలన్నా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ముంపు గ్రామాల ప్రజలకు సంవత్సరంలోపే న్యాయం చేస్తామన్నారు. చీర్లవంచ గ్రామ ప్రజల బతుకులను చిద్రం చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. ప్రశ్నిస్తామనే భయంతోనే పోలీసు పహారాలో పర్యటనలు, సిరిసిల్లలో నేతన్నల ఆత్మహత్యలు ఆగలే..బతుకమ్మ చీరలలో వాళ్ళ బతుకులు మారలే అన్నారు. మంత్రి కేటీఆర్‌కు ఎన్నికలు రాగానే కుల సంఘాలు గుర్తుకు వస్తాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇంట్లో అందరికీ పెన్షన్లు ఇస్తే బిఆర్ఎస్ ప్రభుత్వంలో పరిస్థితి మారిందన్నారు. ప్రజలందరికీ మద్యానికి బానిసలను చేసి..అరాచక పాలన చేస్తున్నారు అన్నారు. సీఎం కేసీఆర్ పల్లెకో బెల్ట్



షాపు, బార్లు తెరిచి తెలంగాణ ప్రజల బతుకులను అన్యాయం చేస్తుండు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ప్రవీణ్, భూపతి, శ్రీనివాస్, శ్రీకాంత్, పర్శరాం, మునిగల రాజు, బాలు, భరత్, గంగు మహేష్, కొండయ్య, ప్రభాకర్‌రావు, చంద్రరావు, రాజిరెడ్డి, మల్లయ్య, సాయి, గ్రామశాఖ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పుస్తకాలు అమ్ముతున్న స్కూల్స్‌పై చర్యలు తీసుకోవాలి

*కోరుట్ల టౌన్, ప్రభాతవార్త*



ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా పాఠశాలల్లో పుస్తకాలు విక్రయిస్తున్నారని, పుస్తకాలు విక్రయిస్తున్న స్కూల్స్‌పై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. పట్టణ ఏబీవీపీ శాఖ ఆధ్వర్యంలో గౌతమ్ మోడల్ స్కూల్‌లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి సునీల్ మాట్లాడుతూ పాఠశాలల్లోనే పుస్తకాలు విక్రయిస్తుడడంతో పేద, మధ్యతరగతి విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని, ఈ విషయమై డీఈఓకు ఎన్నిసార్లు వినతి చేసినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. డీఈఓ, ఎంఈఓలు కార్పోరేట్ ప్రైవేట్ పాఠశాలలకు అమ్ముడు పోయినట్లు వ్యవహరించడం సిగ్గుచేటని, ఇప్పటికైనా విద్యాధికారులు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పవన్, సంజీవ్, ప్రణయ్, అభి, వినయ్, పవన్, సూరజ్, సాయిప్రసాద్, కిరణ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు వెంటనే 10 వేల పరిహారాన్ని అందించాలి..

*వేములవాడ, ప్రభాతవార్త :*

వడగండ్ల వర్షాల వల్ల నష్టపోయిన రైతాంగానికి ఎకరానికి 10 వేలు నష్టపరిహారం వెంటనే అందించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గతంలో రెండేళ్ల నాలుగేళ్ల క్రితం వడగండ్ల వర్షం వల్ల నష్టపోయిన రైతన్నను కూడా ఆదుకోవాలన్నారు. ఖరీఫ్ సీజన్ ఆరంభమై వర్షాలు లేక రైతులు ఇబ్బంది పడుతుంటే రైతుబంధు ఇంతవరకు ఇవ్వలేని పరిస్థితి ఉందన్నారు. వడ్ల కొనుగోలు అమ్మకాలలో ఇబ్బంది పడ్డ రైతాంగానికి సకాలంలో డబ్బులు ఇవ్వలేని పరిస్థితి అధిక తూకంతో వడ్లు కొనుగోలు జరిగి నష్టపోయిన రైతును ఈ ప్రభుత్వం ఆదుకోలేదన్నారు. సీఎం కేసీఆర్ వడగండ్ల వర్షం వల్ల



నష్టపోయిన రైతాంగాన్ని ముందు ఎన్నికలు ఉన్నాయని వచ్చి పరామర్శించి ఎకరాకు 10 వేలు ఇస్తామన్నారు కానీ అవి ఇంకా రైతులకు అందలేదన్నారు. ఇటీవల రాజన్న సిరిసిల్ల జిల్లాలో కేటీఆర్ మాట్లాడుతూ రైతుల ఖాతాలో డబ్బులు పడ్డాయి చూసుకో అన్నారు కానీ రైతుల ఖాతాలో వడగండ్ల వర్షం వల్ల నష్టపోయిన రైతులకు సంబంధించిన డబ్బు పడలేదన్నారు. వెంటనే వడగండ్ల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవడంతో పాటు రైతులకు రుణమాఫీ చేయాలని అలాగే రైతులకు విత్తనాలు ఎరువులను అందుబాటులో ఉంచి నకిలీ విత్తనాలను అరికట్టాలని డిమాండ్ చేశారు.

# ప్లాస్టిక్ కవర్లు వాడితే జరిమానాలు

*కోరుట్ల టౌన్, ప్రభాతవార్త*



పట్టణంలోని కిరాణాదారులు, ప్లాస్టిక్ ఏజెన్సీలు ప్లాస్టిక్ కవర్లు వాడినా, విక్రయించినా చర్యలు తీసుకుంటామని శానిటరీ ఇన్స్‌పెక్టర్ గజానంద్ అన్నారు. మున్సిపల్ కమీషనర్ ఆదేశాల మేరకు పట్టణంలోని పలు దుకాణాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో దుకాణదారుల నుండి ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం చేసుకొని జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి దుకాణదారుడు రోడ్లపై చెత్త వేయకూడదని, దుకాణాల ముందు చెత్త డబ్బా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్లాస్టిక్‌ను నిషేదించి బట్ట సంచులను వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్ ఆకు అంజయ్య, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వం కేర్ సెంటర్లు ఏర్పాటు చేయాలి

*కోరుట్ల, ప్రభాతవార్త*

సీనియర్ సిటీజన్స్ కోసం ప్రభుత్వం డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేయాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ డిమాండ్ చేశారు. పట్టణంలోని సంఘ కార్యాలయంలో ప్రపంచ వయోధికుల వేధింపుల నివారణ వారోత్సవాల సందర్భంగా వయోధికుల రక్షణ, పోషణ సంక్షేమ చట్టం- అవగాహన అనే అంశంపై సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టంలోని సెక్షన్ 21ప్రకారం వయోధికుల ప్రాణాలు, ఆసుతులకు పోలీసు శాఖసంపూర్ణ రక్షణ కల్పించాలన్నారు. ప్రతి పోలీసు స్టేషన్‌లో సీనియర్ సిటీజన్స్ ప్రతినిధులు, స్టేషన్ అధికారితో కూడిన వాలంటరీ కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. వయోధికులకు నలుగురితో ముచ్చటించే అవకాశం కల్పించడానికి ప్రభుత్వం కేర్ సెంటర్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో సంఘ నాయకులు పబ్బ శివానందం, గంటేడి రాజమోహన్, బుచ్చిరెడి , కమలాకర్, లక్ష్మీనారాయణ, సైఫొద్దీన్, బుచ్చిరెడ్డి, కమలాకర్, వెంకటేశ్వర్‌రావు, సాజిద్, ఆయా మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# చందుర్తి పాల డైరీ అధ్యక్షులుగా నాగరాజు

*చందుర్తి, ప్రభాతవార్త :*

కరీంనగర్ డైరీ అనుబంధ చందుర్తి పాల డైరీ అధ్యక్షులుగా తోట నాగరాజు ఎన్నికయ్యారు. శుక్ర వారం జరిగిన ఎన్ని కల్లో అధ్యక్షులుగా నాగ రాజు డైరెక్టర్లుగా పిట్టల



బాబు, మెడిక్యాల తిరుపతి, బత్తుల ఆనందం, మర్రి రాజవ్వ, లక్కర్సు రాములు, హనుమాన్లు, యోసేపు, రాగుల స్వామి దాసు, సూపర్‌వైజర్ తీగల సత్యనారాయణ, కార్యదర్శి మందాడి గోపికృష్ణ, పాడి రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ పాడి రైతుల సంక్షేమానికి కృషిచేస్తానన్నారు.

# పెద్దపల్లిలో బహుజన్ సమాజ్ పార్టీ జెండా ఎగరడం ఖాయం

## -- బిఎస్పి చీఫ్ కో ఆర్డినేటర్ మంద ప్రభాకర్

ఎలిగేడు, ప్రభాత వార్త:

2024 సార్వత్రిక ఎన్నికల్లో పెద్దపల్లి నియోజకవర్గంలో బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థి గెలుపు ఖాయమని బిఎస్పి చీఫ్ కో ఆర్డినేటర్ మంద ప్రభాకర్ అన్నారు. శుక్రవారం జూలపల్లి మండల కేంద్రంలోని ఏవన్ ఫంక్షన్ హాల్‌లో పెద్దపల్లి నియోజకవర్గ కమిటి ఆధ్వర్యంలో జూలపల్లి, ఎలిగేడు, సుల్తానాబాద్ మండలాల బూత్ కమిటి మీటింగ్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై మంద ప్రభాకర్ మాట్లాడుతూ.... తెలంగాణలో టిఆర్ఎస్ పార్టీని ఎదుర్కొనే పార్టీ ఒక్క బహుజన్ సమాజ్ పార్టీ మాత్రమేనని అన్నారు. ఓట్లు మాది సీట్లు మీవా అనే కాన్సీ రామ్ నినాదంతో బహుజనులను చైతన్యవంతం చేసి గడీల పాలనకు చరమగీతం పాడేందుకు బిసి, ఎస్సి, ఎస్టి అండ్ మైనార్టీలు రాజకీయ చైతన్యం కావాల్సి న అవసరం ఉందన్నారు. అగ్రవర్ణ పార్టీల కల్లబొల్లి మాటలు నమ్మి బహుజనులు మరోసారి మోసపోవద్దని సూచించారు. పెద్దపల్లి నియోజకవర్గం బహుజన్ సమాజ్ పార్టీకి అడ్డా అని బిసి,ఎస్సి, ఎస్టి అండ్ మైనార్టీల ను ఏకం చేసి బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకుంటామన్నారు. అభ్యర్థుల గెలుపుకు బూత్ కమిటీల పాత్ర కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి రాష్ట్ర జనరల్ సెక్రటరీ దార్ల శివరాజ్, రాష్ట్ర కార్యదర్శి అధికార ప్రతినిధి జక్కని సంజయ్ కుమార్, కార్యదర్శి దాసరి హనుమయ్య, జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్, పెద్దపల్లి నియోజకవర్గ బహుజన్ సమాజ్ పార్టీ ఇంచార్జీ దాసరి ఉష, ఉపాధ్యక్షుడు వెంకటేష్ పటేల్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజయ్య, జిల్లా జనరల్ సెక్రటరీ నక్క తిరుపతి, జిల్లా కార్యవర్గ సభ్యుడు కాముపల్లి బాబు, అసెంబ్లీ నియోజకవర్గ ప్రెసిడెంట్ బొంకూరి దుర్గయ్య, ప్రధాన కార్యదర్శి సాతూరి అనిల్, కోశాధికారి ఎండి. రియాజ్, జూలపల్లి మండల అధ్యక్షులు సిపెల్లి కొమురయ్య, ఎలిగేడు మండల అధ్యక్షులు మారం సతీష్ యాదవ్, సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు బోయిన్ రంజీత్, మహిళా కన్వీనర్లు, బహుజన సమాజ్ పార్టీ కార్యకర్తలు, బూత్ కమిటి సభ్యులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.



# మా నాయకులపై ఈటల అనుచిత వ్యాఖ్యలు చేస్తే గ్రామాల్లో తిరుగానివ్వం

వీణవంక, ప్రభాత వార్త:

సిఎం కేసీఆర్, విప్ పాడి కౌశిక్ రెడ్డి ల పై ఎమ్మెల్యే ఈటల గురువారం చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ మరోసారి ఎలాంటి వ్యాఖ్యలు చేస్తే గ్రామాల్లో తిరుగానివ్వమని ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్‌పిటిసి వనమాల సాధవ రెడ్డి, విండో చైర్మన్ భాస్కర్ రెడ్డిలు హెచ్చరించారు. శుక్రవారం వీణవంక మండల కేంద్రంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.... ఈటల మా ముఖ్యమంత్రి, విప్ ల పై పనిగా తిరుగుతూ తప్పుడు ప్రకటనలు చేయడం మానుకోవాలని, రేపు జరగబోయే ఎన్నికల్లో విప్ గెలిచే అవకాశాలు కల్పిస్తున్న నందున భయపడి ఇలాంటి ప్రకటనలు చేస్తున్నారని విమర్శించారు. గెలిచి 2 సంవత్సరాలు గడిచిన ఒక్క పైసా కేంద్రం నుండి తీసుకురాలేదని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రజా సంక్షేమం కోసం పాటుపడే సిఎం, విప్ లపై ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎంపిటిసిల సంఘం జిల్లా అధ్యక్షుడు సంజీవ రెడ్డి, సర్పంచులు రమేష్, కోమల్ రెడ్డి, ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్, మాజీ ఆప్కో డైరెక్టర్ సత్యనారాయణ, ఉప సర్పంచ్ భానుచందర్, విండో డైరెక్టర్లు మధుసూదన్



రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు మహేష్, బిఆర్ఎస్ నేతలు భూమయ్య, కొండాల్ రెడ్డి, రెడ్డిరాజుల రవి, చరణ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ అధికారుల వేధింపులకు

కోనరావుపేట,ప్రభాతవార్త

అనుమతులు లేకుండా బోరు బావి నిర్మాణం చేపట్టారని రెవెన్యూ అధికారులు ఓ యువ రైతును వేధింపులకు గురి చేయగా, ఆ వేధింపులు తాళలేక యువ రైతు ఆత్మహత్య యత్నం చేసుకున్న ఘటన కోనరావుపేట మండలం మర్తన్‌పేట గ్రామంలో చోటు చేసుకుంది. బాధితుడు,స్థానికుల కథనం ప్రకారం.. గుర్రం నవీన్ అనే యువ రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. తన తండ్రి పేరిటి ఉన్న సర్వే నెంబర్ 581 బిలో గల భూమిలో బోరు బావు వేశాడు. కాగా గతంలో పది బోర్ల వరకు వేసిన,చుక్క నీరు రాకపోవడంతో ఈ బోరు బావిలో నీళ్ల రావడంతో, నిబంధనలకు విరుద్ధంగా బోరు బావి వేశానని, దానిని సీజ్ చేస్తామని ఆర్డీవో, తహసీల్దార్‌లు బెదిరించాడి పేర్కొన్నారు. ఆర్ఐ దగ్గర ఉండి బోరు మోటర్ కరెంట్ కనెక్షన్ తొలగించాడి వాపోయాడు. ఉపాధి నిమిత్తం రెండు సార్లు గల్ఫ్ దేశం వెళ్లి పూర్తిగా నష్టపోనని, తిరిగి ఇంటికి వచ్చి వ్యవసాయం చేసుకోని జీవనం సాగించేందుకు తనను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆవేధన వ్యక్తం చేశాడు. తన బోరు బావి కరెంట్‌ను కనెక్షన్ తొలగించడంతో మనోవేధనకు గురైనా నవీన్ వెంటనే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో గమనించిన వారు వెంటనే సిరిసిల్ల ఏరియా ఆస్పత్రికి తరలించి, చికిత్స అందిస్తున్నారు. ఈ విషయమై తహసీల్దార్ రవికాంత్‌ను వివరణ కోరగా గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ఫిర్యాదు చేయగా, విచారణ చేపట్టగా నిబంధనలకు విరుద్ధంగా ఉండడంతో చర్యలు తీసుకునేందుకు ప్రత్నించిన క్రమంలో రైతు ఇలాంటి ఆఘాత్యానికి పాల్పడ్డాడని పేర్కొన్నారు. యువ రైతు ఆత్మహత్య యత్నం మండలంలో చర్చానీయాంశంగా మారింది.

# సిపిఆర్ చేసి ప్రాణాలు కాపాడిన 108 సిబ్బంది

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలంలోని కనగర్తి గ్రామానికి చెందిన పెరిక లింగయ్య గురువారం అర్ధరాత్రి అస్వస్థతకు గురై శ్వాస సంబంధిత సమస్యతో బాధపడుతుండగా 108 సిబ్బంది సుల్తానాబాద్, ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించి అక్కడి వైద్యుల సూచన మేరకు మెరుగైనా వైద్యంకు కరీంనగర్ తరలించే క్రమంలో లింగయ్యకు పల్స్, శ్వాస ఆగిపోయి అపస్మారక స్థితికి చేరుకోగా అప్రమత్తమైన 108 సిబ్బంది నిమ్మతి శ్రీనివాస్ కాల్ సెంటర్ ద్వారా వైద్యుల సూచన మేరకు సిపిఆర్ చేయడంతో ప్రాణాపాయం తప్పింది. సరైన సమయంలో అతని ప్రాణాలు నిలబెట్టిన



108 సిబ్బందిని పలువురు అభినందించారు.

# బిసిలందరికి లక్షా ఆర్థిక సహాయం అందించాలి

వీణవంక, ప్రభాత వార్త:



రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల లోని వారందరికి లక్షా ఆర్థిక సహాయం అందించాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఆది మల్లేశం పటేల్, జిల్లా యువజన సంఘం అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ లు అన్నారు. శుక్రవారం వీణవంక మండల కేంద్రంలో మండల బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ప్రశాంత్ పటేల్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో మల్లేష్ పటేల్, శ్రీనివాస్ లు మాట్లాడుతూ... బిసిలలో 136 కులాలుండగా కేవలం 15 కులాలను ఎంపిక చేయడం సరికాదని అన్నారు. ఈ పథకాన్ని బిసిల్లోని అన్ని వర్గాల అందరికి వర్తింపజేయాలని అంతేకాకుండా ఎలాంటి షరతులు లేకుండా ఆర్థిక సహాయం అందించాలని లేని పక్షంలో జాతీయ నాయకుడు ఆర్. కృష్ణయ్య ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంతోష్, ఓంప్రకాష్, రాజు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు ఉచిత పాసులను సద్వినియోగం చేసుకోవాలి

ఎలిగేడు, ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల కోసం ఉచిత బస్సు పాసులను అందిస్తుందని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని జూలపల్లి ఎంపిపి కూసుమట్ల రమాదేవి అన్నారు. శుక్రవారం జూలపల్లి మండల పరిషత్ కార్యాలయంలో కోనరావుపేట గ్రామానికి చెందిన దివ్యాంగులకు ఉచిత బస్సు పాసులను అందించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని పాస్ ల ఇంచార్జీ కట్ల రాజిరెడ్డి, మల్లారపంజయ, భూస రజితలు పాల్గొన్నారు.

# రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

గంభీరావుపేట, ప్రభాతవార్త:



నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో అనుమతి లేకుండా నడుస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను శుక్రవారం పట్టుకుని కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఏలాంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమ చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇరువురు ట్రాక్టర్ డ్రైవర్లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

మెట్టుపల్లి వార్త

# విద్యార్థులు క్రమ శిక్షణతో, స్నేహ భావంతో మెదలాలి

**-బిఆర్ఎస్ రాష్ట్ర యువనాయకుడు డా.కల్వకుంట్ల సంజయ్**



**మల్లాపూర్ – ప్రభాతవార్త :**
విద్యార్థి దశ నుండే ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో, స్నేహభావంతో మెదులుతూ ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని బిఆర్ఎస్ రాష్ట్ర యువనాయకుడు డా.కల్వకుంట్ల సంజయ్ తెలిపారు. శుక్రవారం మల్లాపూర్ మండలంలోని వెంపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో డా.కల్వకుంట్ల సంజయ్ సర్పంచ్ బిట్ల సరోజన ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు, టై, బెల్టులు, బ్యాగులను పంపిణీ చేశారు. ఈ మేరకు డా.కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే ఉన్నత చదువులు చదివి భావితరాలకు బాటలు వేయాలని కోరారు. విద్యార్థులు మంచి క్రమశిక్షణతో మంచి నడవడితో స్నేహ భావంతో మెలిగి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరావాలని కోరారు. అనంతరం గ్రామ పంచాయితీ పాలకవర్గం డా.సంజయ్‌ను శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి కాటిపెల్లి సరోజన ఆదిరెడ్డి, ఎఎంసి చైర్మెన్ కుదుర్క నర్సయ్య, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కొమ్ముల జీవన్, విద్యాకమిటి చైర్మెన్ నరేష్, ఎంపిటిసి భూమి రాజేంధర్, ఉపసర్పంచ్ రాజనర్సయ్య, పాలకవర్గ సభ్యులు మహేష్, తిరుపతి, మానస, గంగారెడ్డి, నాయకులు బిట్ల నరేష్, న్యామతాబాద్ రాజు, ఉపాధ్యాయులు విద్యార్తులు పాల్గొన్నారు.

# గాయత్రి బ్యాంక్ ఇన్సూరెన్స్ చెక్కు నామినికి అందజేసిన తహసీల్దార్



**మెట్‌పల్లి టౌన్ – ప్రభాతవార్త :**
పట్టణంలోని గాయత్రి బ్యాంక్ ఖాతాదారుడైన గుండవేని ప్రసాద్‌గౌడ్ ఇటీవల వెల్లుల్ల బ్రిడ్జి వద్ద ప్రమాదవశాత్తు కెనాల్‌లో వాహనంతోపడి మృతి చెందాడు. కాగా మృతుడు గాయత్రి బ్యాంక్‌లో గాయత్రి నిర్భయ సేవింగ్ ఒక లక్ష రూ.ల ఇన్సూరెన్స్ సౌకర్యం ఉండగా అందుకు సంబంధించిన ఇన్సూరెన్స్ రూ.ఒక లక్షచెక్కును నామిని అయినా భార్య సురేఖకు మెట్‌పల్లి తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సత్యనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ గాయ త్రి బ్యాంక్ నిర్భయ సేవింగ్ ఇన్సూరెన్స్ ఉండడంతో ప్రతి ఖాతాదారులకు ప్రమాదవశాత్తు జరిగే ప్రమాదాలకు ఇది వర్తింపజయేడం చాలా మంచి పాలసీ అని తెలిపారు. గాయత్రి బ్యాంక్ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని వినియోగించుకోవాలని కోరారు. బ్యాంక్ సిబ్బందిని కమీషనర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ కేశ శివకుమార్, అసిస్టెంట్ మేనేజర శశిధర్‌చారి, కౌన్సిలర్ బంగారుకాళ్ళ కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో బీజేపీ అధికారం సాధించడమే లక్ష్యం

**-బీజేపీ నేతలు గడ్డం నాగరాజు, సోల్లు అజయ్‌వర్మ**

**-ఇంటింట బీజేపీ నేతలు ప్రచారం**



**మానకొండూర్, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారం సాధించడమే లక్ష్యంగా పత్రికార్యకర్త సైనికుల్ల పనిచేయాలని బీజేపీ నియోజకర్గ ఇంచార్జ్ గడ్డం నాగరాజు, బీజేపీ రాష్ట్ర నాయకుడు సొల్లు అజయ్‌వర్మ, బీజేపీ మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్‌లు పిలుపునిచ్చారు. శుక్రవారం మానకొండూర్ మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో శ్యామ ప్రసాద్‌ముఖర్జీ బలిదాస్ దివాస్ కార్యక్రమ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా మానకొండూర్ మండల కేంద్రంలోని 5,6,7బూతులలో ఇంటింట బీజేపీ పథకాలను ప్రజల్లోకి తీసుకెల్లి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో బ్యాంకింగ్ వ్యవస్థను పేదలకు అనుంధానం చేసిన ఘనత భారత ప్రధాని నరేంద్రమోడీ కే దక్కుతుందన్నారు. రాష్ట్రంలోని గ్రామపంచాయితీలు అన్ని కేంద్రప్రభుత్వ నిధులతో అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త బీజేపీ విధానాలను సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను కార్యకర్త భుజాన వేసుకోవాలని పార్టీ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు అప్పని తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శి సొన్నకుల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కత్తి ప్రభాకర్‌గౌడ్, కోశాధికారి మీసా రమణయ్య, బీజేవైఎం మండల అధ్యక్షుడు బాషబోయిన ప్రదీప్‌యాదవ్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు మార్కొండ రమేష్‌పటేల్, బూత్ అధ్యక్షుడు నందగిరి బలరాం, కొండ్రా హరీష్, నాయకులు రమేష్, బీజేవైఎం మండల కార్యదర్శి బోయిని అభిషేక్, నాయకులు బోయిని హరీష్, కొంకటి అనిల్, రమేష్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా డా.శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్



**మెట్‌పల్లి అర్బన్ – ప్రభాతవార్త :**
డా.శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా మెట్‌పల్లి బిజెపి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డా.శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి బిజెపి శ్రేణులు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ ఏక్ దేశ్ మేదో ప్రదాన్‌దో నిషాన్ ఏక్ దేశ్ మే విధాన్ నై చలేగా అని గర్జించిన జాతీయవాద నాయకుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని కొనియడారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్రకార్యవర్గ సభ్యుడు సాంబారి ప్రభాకర్, సురభి నవీన్‌కుమార్, పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివ్, బిజెవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శి కుడుకుల రఘు,లోలపు అనిల్, బొడ్ల ఆనంద్, పిన్నంశెట్టి గంగాధర్, యాదగిరి బాబు, కొల్లెపు శ్రీను, నందు తోపారం, రాజేంధర్, తోకల సత్యనారాయణ, రాజరెడ్డి, జగన్, ఆడే రాజేశ్వర్, ఒంకారం అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై చెత్త పారవేస్తే జరిమానా



**మెట్‌పల్లి అర్బన్ – ప్రభాతవార్త :**
మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్ ఆదేశాల మేరకు ఇంచార్జి సానిటరి ఇన్స్‌పెక్టర్ గుర్రం రత్నాకర్ ఆధ్వర్యంలో పట్టణంలోని పలు ప్లాస్టిక్ దుకాణాలలో, బేకరీలలో మున్సిపల్ సిబ్బంది శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకున్నారు. అలాగే రోడ్లపై, డ్రైనేజిలలో చెత్త పారవేసినందుకు రూ.6వేలను జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజిబ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# మానకొండూర్‌లో గడపగడపకు కాంగ్రేస్ పార్టీ



**మానకొండూర్, ప్రభాతవార్త :**
మానకొండూర్ మండల కేంద్రంలో గడపగడపకు కాంగ్రేస్‌పార్టీ విస్తృతంగా పర్యటిస్తూ కాంగ్రేస్ పాథకాలపై అవగాహన కల్పించారు. జిల్లా కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారయణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పేదల బతుకులు మారుతాయని అన్నారు. కాంగ్రేస్ పార్టీ ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేస్తామని, ప్రజల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ మండల, గ్రామ అధ్యక్షుడు రవీంద్రాచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి సంపత్‌గౌడ్, గసగంటి సంపత్, రేమిడి తిరుమల్‌రెడ్డి, అపరాజు శ్రీనివాస్, మల్లికార్జున్, మర్రి ఓదెలు, కొండ్ర సురేష్, పాల్గొన్నారు.

# పాలనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

**- కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం**
**- టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణా రావు**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పాలనలో కేంద్రంలోని మోడీ సర్కారు, రాష్ట్రంలోని కెసిఆర్ సర్కార్లు పూర్తిగా విఫలం అయ్యాయని మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింత కుంట విజయరమణా రావు అన్నారు. పెద్దపల్లి మండలంలోని గౌరెడ్డిపేట గ్రామానికి చెందిన బిఆర్, బిజెపి నాయకులు దాగటి సాగర్, బూరం రాధ, కోట రేణుక, భూషనవేని ప్రదీప్, కోట సాగర్, కోట శశి, భూషణవేని మధూకర్, కోట భరత్, కొంతం చింటు, కొలగ మహేష్, మురుగాని రాజేశం, కాటంకనకయ్య, బీమోజు సాయి చరణ్, బురం సంతోష్, పపెనాని శ్రీకాంత్, కోట శరత్, బొంకూరి సునీల్, బొంకూరి రాంచరణ్ తోపాటు వంద మంది శుక్రవారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పెద్దపల్లిపట్టణ కేంద్రం లోని ఆర్‌కె గార్డెన్స్‌లోపార్టీలో చేరిన వారికి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని, రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ దేశంలో, రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి గొపగోని సారయ్య, సర్పంచ్‌కొమ్ము శ్రీనివాస్ గౌడ్, కదర్ల శ్రీనివాస్, భూషనవేన సురేష్ గౌడ్, భూతగడ్డ సంపత్, సయ్యుద్ మస్రత్, బొడ్డుపల్లి శ్రీనివాస్, తూముల సుభాష్, పొలసాని మల్లేష్, కొమ్ము కరుణాకర్, సాగర్, గన్నమనేని తిరుపతి రావు, గంగుల వెంకటేష్ తదితరులున్నారు.






## రాజన్న భక్తుడికి ఫిట్స్

**- అందుబాటులో లేని బస్తీ దావాఖాన**

వేములవాడ టౌన్, జూన్ 23, ప్రభాతవార్త ః



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనానికి వచ్చిన భక్తుడు పిట్స్ వచ్చి పడిపోయాడు. కింద పడిపోవడంతో తలకు బలమైన గాయం కావడంతో వెంటనే భక్తున్ని ఆలయ అంబులెన్స్‌లో బంధువులు ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆలయంలో ఏర్పాటు చేసిన ప్రథమ చికిత్స కేంద్రంలో సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో ఆసుపత్రికి తీసుకెళ్ళారు. రాజన్న ఆలయ సమీపంలో ఆర్బాటంగా ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానలో వైద్య సేవలు దొరకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## డబుల్ బ్రెడ్ రూం డ్రాలో రాని వారికి స్థలం కేటాయించాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



డబుల్ బ్రెడ్ రూం డ్రాలో పేర్లు వారికి స్థలంతో పాటు మూడు లక్షల రుపాయల అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ముశం రమేష్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఎదుట డబుల్ బ్రెడ్ రూం డ్రాలో రాని వారు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ముషం రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదల జీవితలలో చెలాగాటం ఆడుతుందని అన్నారు. పేదలకు డబుల్ బ్రెడ్ రూం ఇస్తానన్న హామిని అమలు చేయడం లేదని అన్నారు. పది సంవత్సరాల నుండి ఇల్లు ఇవ్వకపోతే ఇంకెప్పుడు ఇస్తారని అన్నారు. పేదవాడు ఇంటికొరకు ఎన్ని సంవత్సరాలు ఎదురు చూడాలని అన్నారు. డ్రాలో రానివారికి స్థలంతో పాటు మూడు లక్షల రుపాయలు అందించకపోతే అందోళన చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎగమంటి ఎల్లారెడ్డి, సూరం పద్మ, సదానందం, రాజశేఖర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మహాజన్ సంప్కర్ అభయన్‌లో భాగంగా ఇంటింట ప్రచారం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



మహాజన్ సంప్కర్ అభయాన్‌లో భాగంగా ఇంటింటికి బిజేపి కార్యక్రమం శుక్రవారం బిజేపి పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ అధ్వర్యంలో 136 బూత్‌లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ బిజేపి సంక్షేమ పథకాలను ఇంటింట ప్రచారం నిర్వహించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షుడు కుస్మ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎనుగంటి నరేష్, ఉపాధ్యక్షుడు సందానందం, బూర శ్రీనివాస్, దూడం శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్యాం ప్రసాదన్ ముఖర్జీ బలిదాన్ దినత్సోవం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాన్ అధ్వర్యంలో డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దినోత్సవం కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లగిశెట్టి శ్రీనివాస్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళ్లు ఆర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్ల కార్యదర్శి గజభింకర్ చందు, చెన్నమనేని కమలాకర్, భాస్కర్, శ్రీహరి, రాహుల్, సదానందం, మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కేరీర్ గైడెన్స్, రెజ్యూమ్ ప్రిపరేషన్ వర్క్‌షాప్

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి ప్రభుత్వడిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.లక్ష్మినర్సయ్య ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లాలో నమోదై ఉన్న కార్మికుల పిల్లలకుఉచిత కేరీర్ గైడెన్స్, రెజ్యూమ్ ప్రిపరేషన్ వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పెద్దపల్లి జిల్లా అసిస్టెంట్ లేబర్ కమీషనర్ కోటేశ్వర్ రావు పాల్గొని విద్యార్థినీ, విద్యార్థులతో పరస్పరం చర్చించుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం స్వయం ఉపాధిక, నైపుణ్యాభివృద్ధికి వివిధ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారని, సెట్విన్, తెలంగాణ భవన నిర్మాణ కార్మిక శాఖ సంయుక్తంగా కార్యచరణ రూపొందించి అమలు చేస్తున్నారని, 46 కోర్సుల్లో యాప్ ద్వారా ఉచిత ఆన్‌లైన్ శిక్షణ, స్వయం ఉపాధిఅవకాశాలను అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మొత్తం 225 మంది విద్యార్థినీ, విద్యార్థులకు వారు సర్టిఫికేట్లను ప్రదానం చేశారు.

## ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం

వేములవాడ టౌన్, జూన్ 23, ప్రభాతవార్త ః



వేములవాడ పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలల్లో నిబంధనలకు విరుద్దంగా పీజులు వసూలు చేస్తున్నారని వాటిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మండల విద్యాదికారికి సామాజిక కార్యకర్తలు నాగుల రాములు గౌడ్, కె గోపాల్, విజయ్, రాజేష్‌లు వినతి పత్రాన్ని అందజేశారు. పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలు బలవంతంగా అడ్మిషన్ పీజు, యూనిపాం, బెల్టులు, పుస్తకాలు కొనుగోలు చేయాలని ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. విద్యకు సంబందించి జరుగుతున్న వ్యాపారం ఆందోళనకు గురి చేస్తుందని తెలిపారు. ప్రభుత్వ నిబందనలకు విరుద్దంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## ఇంటింటికి బిజెపి నేతల ప్రచారం

తంగళపల్లి, ప్రభాతవార్త :



మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సారంపల్లి గ్రామంలో బిజెపి నేతలు ఇంటింటి ప్రచారం చేపట్టారు. ప్రధాని మోదీ 9 ఏళ్ల పాలనలో సాధించిన ప్రగతిని, చేపట్టిన అభివృద్ధి పనులను సంక్షేమ పథకాలపై ఇంటింటికి తిరిగి ప్రజలకు కరపత్రాలు పంచుతూ 9090902024 కు మిస్డ్ కాల్ ఇప్పించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షుడు గుగ్గిళ్ల రాము, శక్తి కేంద్రం ఇంచార్జి బీజేవైయం మండల అధ్యక్షుడు కోల ఆంజనేయులు, బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడు రాధ వినయ్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు సిరిసిల్ల వంశీ, బరిగెల రాజు, తోకల కర్ణాకర్, వంగపల్లి శ్రీను, కోలా ఆదిత్య, వంగపల్లి మణితేజ, గుగ్గిళ్ళ సంజీవ్ పాల్గొన్నారు.

# ఆర్‌ఎఫ్‌సిఎల్ కాంట్రాక్టర్లలో ముసలం..?

**- దెబ్బ తింటున్న లాబీయింగ్ ? - బాధితుల డబ్బు వాపస్ చేయడమే సమస్య**
**- జటిలం కానున్న విబేధాలు - ఏర్పడుతున్న కొత్త లాబీలు ?**
**- సమస్య చేజారుతుందనే అంఛనాలు... ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలని విజ్ఞప్తులు**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్) జాబ్స్ మాఫియాలో ఊహించని పరిణామాలు తెరపైకి వస్తున్నాయి. ఇంత కాలం బాధితుల డబ్బులు వాపస్ చేయడానికి కొత్త కొత్త ఆలోచనలు వచ్చాయి. ఇంత కాలం బాధితుల డబ్బులు వాపస్ చెల్లింపు ప్రక్రియపై ఒక విధానమనేది ప్రామాణికలతో లేకపోవడం, ఇదంతా ఇలాంటి బాధాకరమైన పరిణామాలు ఏర్పడుతున్నాయి. అసలు ఆర్ఎఫ్‌సిఎల్ రామగుండం కేంద్రంలో కార్మికుల తాత్కలిక వేతనాలతో కాంట్రాక్టు విధానంతో కార్మికుల సరఫరా చేసే ప్రక్రియను ఇంత భూతద్దంలో చూపించి అమాయక నిరుద్యోగ యువకుల జీవితాలను అతలాకుతలం చేసింది ఈ జాబ్స్ మాఫియా. ఆర్ఎఫ్‌సిఎల్‌లో అధికారికంగా ఫైవ్ స్టార్ లాజిస్టిక్స్ ఫర్మ్ కాంట్రాక్ట్ పొందింది. సదరు కాంట్రాక్టర్ నుంచి సబ్‌కాంట్రాక్టు తీసుకోవాలని ఇక్కడి కొందరు కాంట్రాక్టర్లుప్రయత్నాలు చేశారు. ఆ ప్రయత్నాలు ఈ ప్రాంతానికి చెందిన నలుగురు చేజిక్కించుకున్నారు. వీరి కాంట్రాక్టు కాల పరిమితి రెండు సంవత్సరాలు ఉంటుంది. ఇందులో టెండర్ నిబంధనల ప్రకారం 380 నుంచి 400 మంది కార్మికులను రోజు వారి వేతనం ప్రకారం ఆ కార్మికుడు నిర్దేశిత పని ప్రాంతంలో పని చేయాలి. ఈలోగా ఈ నలుగురిలో కొన్ని పొరపచ్చాలు వచ్చి (ఇందులో ఇద్దరు కొంత వారు పెట్టిన పెట్టుబడికి భారీ పారితోషికం లభించింది. ఇక వీరిద్దరూ ఇందులో ఒకరు ప్రధాన గౌరవ వృత్తి అయితే మరొకరు బినామి పేర్ల మీద ఇతర దందాలు చేసే ఒకసింగరేణి ఉద్యోగి). ఇక వీరిద్దరూ బయటకు పోవడంతో ఉన్న టిఆర్ఎస్-బిఆర్ఎస్ నాయకులు ఇద్దరు ఇక ఈ కాంట్రాక్టు కార్మికుల నియామకం కోసం విస్తృత ప్రచారం, అందులో ప్రధానంగా ఈ ఉద్యోగం మరికొన్ని రోజుల్లో పర్మినెట్ అవుతుందని అమాయక విద్యావంతులు అయిన నిరుద్యోగుల నుంచి ఒక్కొక్కరి నుంచి కనీసం ఆరు లక్షల రూపాయల నుంచి ఎనిమిది, పది లక్షల రూపాయలు ఒక సదరు నిరుద్యోగి ఆర్థిక స్థోమత, ఆయన అవసరాలను ఆసరా తీసుకొని ఇలా నాలుగు వందల మంది కార్మికులు అవసరం అయితే ఆరు నుంచి ఏడు వందల మంది నుంచి ఈ డబ్బులు దాదాపు 80 మంది బ్రోకర్లు, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాలలోని వారి వారి పరిచయాలను వినియోగించి ఈ ఉద్యోగాల కుంభ కోణం జరిగింది. ఈ బ్రోకర్లలో కొందరు సైలెంట్ పైరవీకారులు ఇలా ఒక పార్ట్ జరిగిన తతంగం, ఇక రెండో పార్ట్ ఏమిటంటే అప్పటికే మూతపడన ఎరువుల కర్మాగారంలో పని చేసిన కాంట్రాక్టు కార్మికులు ఈ కార్మికులు 120 మంది ఉన్నారు. ఈ సబ్ కాంట్రాక్టర్లు వీరిని కూడా పట్టారు. ఈ పాత కార్మికుల నుంచి కూడా ఒక్కొక్కరి నుంచి రెండు



లక్షల నలభై వేల రూపాయలు వసూలు చేశారు. ఇదంతా ఏ విధమైన కాకి లెక్కలు చేసిన కొన్ని కోట్లాది రూపాయల లెక్కలుగా తేలుతుంది. ఇదంత ఇంత వరకు సబ్‌కాంట్రాక్టర్లు, కార్మికులు,బ్రోకర్లు సైలెంట్ పైరవీకారులు. ఇది నడిచిన వ్యవహారం. ఇదంతా స్థానిక ప్రజాప్రతినిధి దగ్గరి బంధువులు, మిత్రులు కావడం గమనార్హం. దరిమిలా ఈ వ్యవహారం అంతా కర్త, కర్మ, క్రియ అంతా ఆ ప్రజాప్రతినిధిపై పడింది. అందుకు ఆయన అంగీకరించినట్లు ప్రతి సంఘటనకు ఆయన స్పందించిన తీరు కూడా అలాగే ఉంది. ముంజం హరీష్ ఆత్మహత్యకు పాల్పడిన సందర్భంలో గాని, ఆ తరువాత ఏర్పాటుచేసిన అఖిల పక్ష కమిటీ నియామకం, ఆ తరువాత జరిగిన ఆత్మహత్య యత్నాలు ఇదంతాకూడా ప్రజాప్రతినిధినే చుట్టుకున్నాయనవచ్చు. ఎందుకంటే ఆయన స్పందించన తీరు ఆ జాబ్స్ మాఫియాతో సంబంధాలున్నట్లు పలువురి ప్రముఖుల అభియోగాలు, ప్రతిపక్ష పార్టీల అభియోగాలు, ఆ తరువాత ప్రజాప్రతినిధి ఈ ఉద్యోగాల కుంభ కోణాలలో బాధ్యున్ని చేస్తూ అనేక మీడియాలలో కూడా ప్రచారం జరగడం ఒక ప్రధాన అంశంగా చెప్పవచ్చు. వీటన్నింటిన బలపరిచే విధంగా సిపిఐ మావోయిస్టు పార్టీ అనుబంధ సింగరేణి కార్మిక సమాఖ్య కోల్‌బెల్ట్ ఏరియా కమిటీ కార్యదర్శి ప్రభాత్ లాంటి పత్రిక ప్రకటనలు ఈ ప్రాంతంలో సంచలనమైన వ్యాఖ్యలతోపాటు కోల్ బెల్ట్ ఏరియాలో ప్రధాన చర్చనీయాంశంఅయింది. ఏది ఏమైనా ఈ ఆర్ఎఫ్‌సిఎల్ బాధితుల డబ్బుల సమస్యలను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలన ఆయన శ్రేయోభిలాషులు, పార్టీ సీనియర్ నాయకులు సూచిస్తున్నారు.

## లయన్స్ క్లబ్ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో పీచుపల్లి 100 మంది రైతులకు 2కేవీఏఆర్ కెపాసిటర్స్ పంపిణీ

**గ్రామీణ ప్రాంత రైతులకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తున్న లయన్స్ క్లబ్**

**చిగురుమామిడి, ప్రభాతవార్త:** లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ వారి 50 సంవత్సరాల సెలబ్రేషన్స్‌లో భాగంగా పలు సామాజిక సేవా కార్యక్రమాలతో గ్రామీణ ప్రాంత రైతులకు ప్రాధాన్యత కల్పిస్తు ప్రత్యేక సేవల్ని అందిస్తున్నారు. ఇందులో భాగంగా చిగురుమామిడి మండలం పీచుపల్లి గ్రామంలోని 100మంది రైతులకు గాను 2కేవీఏఆర్ విద్యుత్ కెపాసిటర్స్, వ్యవసాయ 5హెచ్‌పీ కరెంట్ మోటార్స్ కొరకు వినియోగించు కోవటం కోసం వీటిని శుక్రవారం రోజున గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉచితంగా అందజేసినట్లు కరీంనగర్ లయన్స్ క్లబ్ రిజియన్ చైర్మెన్ సాయినేని నరేందర్ (ట్రాన్స్‌కో ఏడీఈ టౌన్, కరీంనగర్) తెలిపారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ఈ 2 కేవీఏఆర్ కెపాసిటర్స్ 5హెచ్‌పీ వ్యవసాయ విద్యుత్ మోటార్లకు అమర్చడం వలన లోవోల్టేజీ నివారణ, ట్రాన్స్‌ఫార్మర్‌పై భారం పడకుండా, మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోకుండా ఉండటమే కాకుండా ఓల్టేజీ సమస్యలు తొలగిపోవుటానికి ఈ కెపాసిటర్స్ ఎంతగానో ఉపయోగపడతాయని నరేందర్ తెలిపారు. దాదాపు పీచుపల్లి గ్రామంలో ఉన్న మొత్తం మంది రైతులకు పంపిణీ చేశామన్నారు. గత వారం



రోజుల కింద ఓ గ్రామంలోని 50 మంది రైతులకు గాను టార్పాలిన్ పరదాలు కూడా అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పెద్ది విద్యాసాగర్, లయన్స్ క్లబ్ మెంబర్లు కొండ రాంబాబు, రాగి శ్రీనివాస్, లంబు సుధాకర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ పీచు లీల-సత్యనారాయణరెడ్డి, ఉపసర్పంచ్ బుద్దార్థి మహేందర్, చిగురుమామిడి ట్రన్స్‌కో ఏఈ ప్రకాశం, వార్డు సభ్యులు, గ్రామస్థులు, రైతులుపాల్గొన్నారు.

# ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుపై విమర్శలు చేస్తే ఊరుకునేది లేదు

**- జడ్పి చైర్మన్ విమర్శలు చేయడమే పనిగా పెట్టుకోవడం మానుకోవాలి**
**- కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ**

**ముత్తారం, ప్రభాతవార్త:** ముత్తారం మండలం ఓడేడు గ్రామంలో గురువారం జరిగిన మాజీ సర్పంచ్ స్వర్గీయ పోతిపెద్ది ప్రభాకర్ రెడ్డి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని రాజకీయాలకు అతీతంగా నిర్వహించి, అన్ని పార్టీల వారిని ఆహ్వానిస్తే, జడ్పి చైర్మన్ అదేదో ప్రచార సభలా భావించి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌భాబుపై విమర్శలు చేశాడని, మరోసారి విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ హెచ్చరించారు. ముత్తారం ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి తన సోదరుడు మాజీ సర్పంచ్ స్వర్గీయ పోతిపెద్ది ప్రభాకర్ రెడ్డి విగ్రహాన్ని ఓడేడు గ్రామంలో ఏర్పాటు చేశారని, ఈ విగ్రహ ప్రారంభోత్సవానికి వివిధ రాజకీయ పార్టీల వారిని ఆహ్వానించడం జరిగిందని, ఈ కార్యక్రమంలో పాల్గొన్న జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ మాజీ సర్పంచ్ పోతిపెద్ది ప్రభాకర్ రెడ్డి చేసిన సేవలపై మాట్లాడాల్సింది మరిచి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబుపై విమర్శలు చేయడం ఎంత వరకు సబబని అన్నారు. జడ్పి చైర్మన్ కేవలం శ్రీదర్ బాబుపై విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నారని, మంథని నియోజక వర్గ ప్రజల గుండెల్లో నిలిచి ఉన్న శ్రీధర్‌బాబుపై విమర్శలు చేస్తే ప్రజలే ఊరుకోరని హెచ్చరించారు. ప్రభాకర్ రెడ్డి నక్సలైట్ల చేతిలో మృతి చెందితే దానికి కాంగ్రెస్ పార్టీ, దుద్దిళ్ల కుటుంబమే బాధ్యులని అనడం సరైంది కాదని అన్నారు. విగ్రహ ఆవిష్కరణకు ముఖ్య అతిథులుగా వచ్చిన అన్ని రాజకీయ పార్టీల నాయకులు ప్రభాకర్ రెడ్డి చేసిన సేవలను కొనియాడితే జడ్పి చైర్మన్ మాత్రం ఎమ్మెల్యే శ్రీధర్‌బాబును టార్గెట్‌చేస్తూ బ్రాహ్మణ కులం పేరుతో దూషించడం సరికాదని అన్నారు. మంథని నియోజక వర్గంలో ఏది జరిగిన ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు అంటగట్టడం మానుకోవాలని వారు హితవు పలికారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బియ్యాని శివ కుమార్, కాంగ్రెస్ నాయకులు తూటి రఫీ, గాదం శ్రీనివాస్, దాసరి చంద్రమౌళి గౌడ్, కోల విజయ్ కుమార్ గౌడ్, చెలుకల జితేందర్ యాదవ్ తదితరులున్నారు.



# ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టాలి

**- సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్**




**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** ప్లాస్టిక్ భూతాన్ని అందరూ కలిసి కట్టుగా తరిమికొట్టాలని సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ అన్నారు. స్వచ్ఛతా పక్వాడా కార్యక్రమంలో భాగంగా సింగరేణి ఆర్జీ 2 ఆధ్వర్యంలో శుక్రవారం అల్లూరు గ్రామంలో ప్రజలకు క్లాత్ సంచులను జిఎం ఎ.మనోహర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించి, క్లాత్ సంచులను వాడాలని అన్నారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్, కార్పొరేటర్‌బాదె అంజలీ దేవీ, అఫిషియేటింగ్ ఎస్ఓటూజిఎం బచ్చ రవీందర్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, సీనియర్ సెక్యూరిటీ అధికారి పివి.రమణ, పర్యావరణ అధికారి సురేష్‌బాబు, ఇఇ సివిల్ ప్రతాపగిరి రాజు, పర్సనల్ అధికారి మండల శ్రీనివాస్, అల్లూరు గ్రామ ప్రజలున్నారు.

## వకీలుపల్లి గని బొగ్గు ఉత్పత్తిపై సమీక్షించిన జిఎం



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని వకీలుపల్లి గని బొగ్గు ఉత్పత్తిపై జిఎం ఎ.మనోహర్ శుక్రవారం అధికారులతో సమీక్షించారు. ముందుగా ఆయన గనిలోని పని స్థలాలను సర్వే మ్యాప్ ద్వారా పరిశీలించి, 3 సిమ్ టాప్ సెక్షన్‌లో నడుస్తున్న కంటిన్యూస్ మైనర్, 4వ సీమ్‌లో నడుస్తున్న హెల్‌హెచ్‌డి ఉత్పత్తిపై అధికారులతో సమీక్షించారు. ముందుగా రూఫ్ సేఫ్టీ పోర్ట్ చేసిన తరువాతనే దెబ్బలు తగలకుండా, ప్రమాదాలు జరగకుండా బొగ్గు ఉత్పత్తి చేయాలని అధికారులకు సూచించారు. వారి వెంట గని ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, గని మెనేజర్ రవి కిరణ్, గ్రూప్ ఇంజనీర్ చంద్రశేఖర్, సర్వే అధికారి అఫ్సర్ పాషా, సంక్షేమాధికారి ఓంకారి బాబు తదితరులున్నారు.

## డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాలు కొనసాగిద్దాం

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సునీల్‌రెడ్డి**

**మంథని - ప్రభాతవార్త:** జన్‌సంఘ్ పార్టీ వ్యవస్థాపకుడు మాజీ కేంద్ర మంత్రి డాక్టర శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను ప్రతి ఒక్క బిజెపి కార్యకర్త అనుసరించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునీల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని బిజెపి కార్యాలయంలో ఆయన బలిదాన్ దివస్ సందర బ్ంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అఖండ భారతావని కోసం ప్రాణాలు అర్పించిన జనసంఘ్ పార్టీ వ్యవస్థాపకుడు శ్యామా ప్రసాద్ ముఖర్జీ సేవలను కొనసాగిస్తూ ముందుకు సాగాలన్నారు. దేశంలో జాతీయవాద రాజకీయానికి ఆయన మూల పురుషుడన్నారు. కాశ్మీర్‌కు రెండు రాజ్యాంగాలు,ప్రత్యేక జెండా విదానాన్ని వ్యతిరేకించిన వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కోకన్వీనర్ నాంపల్లి రమేశ్, పట్టణ అద్యక్షుడు బూడిద తిరుపతి, నాయకులు కొండపాక సత్యప్రకాశ్, భోగోజు శ్రీనివాస్, రాపర్తి సంతోష్, ఎడ్ల సదాశివ్,రేపాక శంకర్, ఎడ్ల సాగర్, కురుసు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# జమ్మూ కాశ్మీర్ కోసం ప్రాణత్యాగం చేసిన పోరాట యోధుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ

## - బలిదాన్ దివస్ కార్యక్రమంలో బీజేపీ కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** ఏక్ దేశ్ మే, దో విధాన్, దో ప్రధాన్, ఔర్ దో నిషాన్, నహీ చలేగా నహీ చలేగా అని నినాదించి అఖండ భారతావని కోసం ప్రాణాలు అర్పించిన భారతమాత ముద్దుబిడ్డ శ్యాం ప్రసాద్ ముఖర్జీ అన్ని, జమ్మూ కాశ్మీర్ స్వయం ప్రతిపత్తినీ కలిగించే ఆర్టికల్ 370 రద్దు చేయాలని అవిశ్రాంతంగా పోరాడిన యోధుడు, జన్ సంఘ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ అని బీజేపీ కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు కొనియాడారు. డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా శుక్రవారం కరీంనగర్‌లోని పార్లమెంటు కార్యాలయంలో బలిదాన్ దివస్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ శ్రేణులు ముందుగా డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు మాట్లాడుతూ.. ఒకే దేశం, ఒకే రాజ్యాంగం, దేశ సమగ్రత నినాదంతో అర్టికల్ 370కి వ్యతిరేకంగా బలమైన పోరాటం గళం వినిపించిన భరతమాత ముద్దుబిడ్డ, గొప్ప వ్యక్తి శ్యాంప్రసాద్ ముఖర్జీ అన్నారు. జమ్మూ కాశ్మీర్ స్వయం ప్రతిపత్తి కోసం, కాశ్మీర్ కోసం అవిశ్రాంతంగా పోరాడిన ఘనత శ్యాంప్రసాద్‌కే దక్కుతుందన్నారు. దేశం కోసం ఆయన చేసిన పోరాటం, అఖండ భారత్ కోసం పరితపించి, ప్రాణ



త్యాగం చేసిన వీరున్ని స్మరించుకొని స్ఫూర్తి పొందాల్సిన అవసరం ఉందన్నారు. చిన్న వయసులోనే దేశభక్తిని అలవర్చుకున్న ముఖర్జీ యువతకు స్ఫూర్తిగా నిలుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమల ఆంజనేయులు, జనాపట్ల స్వామి, నరహరి లక్ష్మారెడ్డి, బండ రమణారెడ్డి, రాగి సత్యనారాయణ, ఎడమ సత్యనారాయణరెడ్డి, కొండ వెంకట రెడ్డి, మాదవ రెడ్డి, ఈరెడ్డి తిరుమల్ రెడ్డి, సీహెచ్.రాజేశ్వర్‌రావు, జి.సత్యనారాయణరెడ్డి, కొండూరి రాంచంద్రం, గాజర్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా స్ఫూర్తిని నింపిన అల్ఫోర్స్ ఒలంపిక్ డే ఉత్సవ్



**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం కలుగుతుందని, ఒత్తిడి నుండి ఉపశమనం కలుగుతుందని తద్వారా ఉత్సహం పనులను పూర్తి చేయవచ్చునని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ మైదానంలో వేడుకగా అట్టహాసంగా క్రీడాకారుల సమక్షంలో నిర్వహించినటువంటి అల్ఫోర్స్ ఒలపింక్ డే ఉత్సవ్‌కు ముఖ్యఅతిధులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఒలంపిక్ క్రీడలు చాలా ప్రాచీనమైనవని, ఐక్యతకు పునాది వేస్తుందని తెలుపుతూ ప్రారంభ దశలో ఒలంపిక్ క్రీడల ప్రచారానికై ఐక్య రాజ్య సమితి వారు ప్రత్యేకంగా నిధులు కేటాయించి చాలా విశ్రుతంగా ప్రచారం చేయడంతో పాటు వివిధ దేశాల మధ్య సత్సంబంధాలు కొనసాగింపడానికై పలు రకాలుగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని, నేటికి ఈ కార్యక్రమాలు రెట్టింపు ఉత్సాహంతో ప్రతి నాలుగు సంవత్సరాలకి ఒకసారి ఒలంపిక్ క్రీడలను విశేషంగా నిర్వహిస్తున్నారని వారు చెప్పారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు విన్యాసాలు చాలా ఆలోచింజేశాయని, ఒలంపిక్స్‌లో జరిగే విధానాన్ని ఆకారాన్ని ఏర్పరిచి క్రీడా స్ఫూర్తిని పెంపొందించారని, క్రీడలలో రానించే విధంగా పలు సాధనలు చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మానసలో అలరించిన ఫ్రెషర్స్‌డే వేడుకలు




**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** మానస ఎక్స్‌లెన్స్ స్కూల్లో న్యూ బీఎస్ కార్నివా-2023 పేరిట నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలు చూపరులను ఆకట్టుకొని అలరించాయి. శుక్రవారం కొత్తగా మానస స్కూల్‌లో ప్రవేశాలు పొందిన విద్యార్థులను ఘనంగా స్వాగతం పలికేందుకు నిర్వహించిన ఈ కార్యక్రమం అసాంతం అందరినీ ఆకట్టుకొంది. కొత్తగా చేరిన విద్యార్థులు పాత వారితో సమానంగా వివిధ సాంస్కృతిక పాల్గొని తమ ప్రతిభను చాటుకోవడం కోస మెరుపు. ఇందులో మ్యాజిక్ షో, రూబిక్ క్యూబ్ ప్రదర్శన, భక్తి పాటల పోటీ, జానపద నృత్యాలు, నాటికలు, వెస్ట్రన్ డాన్స్ వంటి ప్రదర్శనలతో ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రజితారావు మాట్లాడుతూ కొత్తగా ప్రవేశాలు పొందిన విద్యార్థులు పాతవారిని మించిపోయేలా చేసిన ప్రదర్శనలు అభినందనీయమన్నారు. నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు నిర్మాణమే లక్ష్యంగా అందరం కలిసి పనిచేస్తూ ఉన్నామన్నారు. మాపై నమ్మకంతో తమ పిల్లలను మా పాఠశాలలో చేరుస్తున్న తల్లిదండ్రుల ఆలోచనలకు అనుగుణంగా విద్యాభోధన ఉంటుందని ప్రిన్సిపల్ రజితారావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు శ్రీనివాస్‌రావు, హరి చరణ్‌రావు ,మౌనికారావు, సుమన్‌రావుతోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోషకులు ఉన్నారు.

# రాష్ట్ర స్థాయి ప్రదర్శణకు ఎంపికైన బోధనోపకరణాలు

**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :** తొలిమెట్టులో భాగంగా తయారు చేసిన ఉత్తమ బోధనోపకరణాలను తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో నిర్వహించిన తెలంగాణ విద్యా దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో జిల్లా స్థాయి బోధనోపకరణాల మేళాలో ప్రదర్శించగా ఇబ్రహీంపట్నం మండలంలోని ఎంపియు పిఎస్ డబ్బాకు చెందిన ఉపాధ్యాయులు మనోజ్ పరిసరాల విజ్ఞానంలో తయారు చేసిన హాబిటేషన్స్ ఆఫ్ డిఫరెంట్ యానిమల్స్, ఇంగ్లీష్ సబ్జెక్ట్‌లో ఎంపిపిఎస్ ఇబ్రహీంపట్నంకు చెందిన ఉపాధ్యాయురాలు సాయిశిల్ప తయారు చేసిన క్లాష్ ఆఫ్ కార్ ్స టిఎల్ఎంలు రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపిక అయ్యాయి. ఇట్టి ఎంపిక పట్ల వారిని మండల విద్యాధికారి ఆనంద్‌రావు, మండల తొలిమెట్టు నోడల్ ఆధికారి గడ్డం శ్రీనివాస్‌రెడ్డిలు అభినందించారు.



# చిల్లర మల్లర రాజకీయాలు మానుకోవాలి

## - బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు, ఎమ్మెల్యే ఈటల రాజేందర్



**జమ్మికుంట, ప్రభాత వార్త:** సిఎం కేసీఆర్ హుజురాబాద్ నియోజకవర్గంలో చిల్లర రాజకీయాలను ప్రోత్సహిస్తున్నాడని ఇది సరి అయిన విధానం కాదని, చిల్లర మల్లర రాజకీయాలను ప్రోత్సహిస్తే సహించేది లేదని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. బిజెపి హుజురాబాద్ అసెంబ్లీ స్థాయి మోర్చాల సంయుక్త సమావేశం జమ్మికుంట పట్టణంలోని శంకర్ నందన గార్డెన్ లో సభ అధ్యక్షుడు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ.... సిఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం అప్పులకుప్పలుగా మారిందని, ఉద్యోగస్తులకు సకాలంలో జీతాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొందని అన్నారు. 9 ఏళ్ళలో ఏం సాధించారని ఉత్సవాలు జరుపుతున్నారో అర్థం కావడం లేదన్నారు. పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్న హుజురాబాద్ నియోజకవర్గంలో ఇంకా 17 వేల మంది లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో దళిత బంధు పథకాన్ని అమలు చేయలేదని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో బిజెపి ప్రభఉత్వం అధికారంలోకి వచ్చేందుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి రెడ్డి మాట్లాడుతూ.... పార్టీకి మోర్చాలు పట్టుకోమ్మలని మోర్చాలు బలంగా ఉంటేనే పార్టీ ముందుకు సాగుతుందని, కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం 9 సంవత్సరాలు సుపరిపాలన దినోత్సవం సందర్భంగా ప్రతి కార్యకర్త ప్రతి ఇంటికి వెళ్ళి కేంద్ర ప్రభుత్వ పథకాలను ముందుకు తీసుకెళ్ళాలని అన్నారు. జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి మాట్లాడుతూ.... పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని కార్యకర్తలు ముందుకు తీసుకెళ్ళి అంకిభావంతో పనిచేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, మోర్చాల సంయుక్త కన్వీనర్ జాడి బాల్ రెడ్డి, బింగి కరుణాకర్, పుప్పాల రఘు, చిన్న మాధవ్, నరసింహ రాజు, పొనగంటి శంకరయ్య, బిజెపి మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, రామిడి ఆదిరెడ్డి, సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, కట్కూరి అశోక్ రెడ్డి, గంగిశెట్టి రాజు, రావుల వేణు, ఇంగ్లీ ప్రభాకర్, తుమ్మ శోభన్ బాబు, నాంపల్లి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం కేసీఆర్ ను విమర్శించే అర్హత ఈటలకు లేదు

## - ఈటల వ్యాఖ్యలను ఖండించిన జమ్మికుంట మున్సిపల్ చైర్మన్

**జమ్మికుంట, ప్రభాత వార్త:** సిఎం కేసీఆర్ ను విమర్శించే అర్హత ఎమ్మెల్యే ఈటల రాజేందర్ కు లేదని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. సిఎం కేసీఆర్ గురించి హుజురాబాద్ లో మాజీ మంత్రి ఈటల రాజేందర్ దశాబ్ధి ఉత్సవాలతో ఏం సాధించారని జరుపుతున్నారని సిఎం ను ప్రశ్నించిన తీరును ఆయన ఖండించారు. జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ.... గడిచిన 9 సంవత్సరాలలో తెలంగాణ ఏర్పడక ముందు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత తెలంగాణ రాష్ట్రం యొక్క స్థితిగతులను ఒకమారు నెమరు వేసుకునేదే ఈ తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలు అని తెలుపుతూ... సిఎం తిరిగే వాహనం డిజీల్ ప్రజలది అంటున్నారు కదా మీరు ఒకప్పుడు మంత్రిగా కొనసాగిన వారే కదా మీరు మంత్రిగా చలామణి అయినప్పుడు మీరు వాడిన వాహనం డీజిల్ కూడా ప్రజలదే మీరు మీ ఇంట్లో నుండి డబ్బులతో కొట్టించుకొలే అది మీకు గుర్తులేదా అని ప్రశ్నించారు. బిజెపి ప్రభుత్వం తెలంగాణ కు ఏం చేశారని, కనీసం కాళేశ్వరం కు జాతీయ హోదా కల్పించలేదని అన్నారు. తెలంగాణ సచివాలయానికి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టడం జరిగిందన్నారు. అలాగే తెలంగాణ నడిబొడ్డున 125 అడుగుల డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించుకున్నం అన్నారు. ఎలక్షన్ల స్టంట్ దళిత బంధు అంటున్నారు కానీ 18000 యూనిట్లు ఇచ్చాం అందులో కొన్ని వాహనాలు మీరు కూడా ప్రారంభించారని అని తెలుపుతూ దళితులకు ఇచ్చిన 10 లక్షలలో మీ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ కు దళితులకు ఏమైనా సహాయం చేసిందా మీకు దమ్ముంటే మీ మోడీకి చెప్పి మీరు దళితులకు ఓ 2 లక్షలు ఇప్పించండి అంటూ ఈటలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటి, పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



# రామకృష్ణయ్య హత్యలో సూత్రధారులను వదిలిపెట్టారు..!

## - సీబీఐ, హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి
## -ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
రామకృష్ణయ్య హత్యలో పాత్రధారులను అరెస్ట చూపెట్టారు కానీ సూత్రధారులను వదిలిపెట్టారని, అధికార పార్టీ అండదండలకు తలొగ్గి వారిమీద కేసు నమోదు చేయకపోతే సీబీఐ లేదా సిట్టింగ్ జడ్జితో విచారణకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించకపోతే ప్రభుత్వమే దోషిగా నిలబడాల్సి వస్తుందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు. శుక్రవారం బచ్చన్నపేట మండలంలోని పోచన్న పేట గ్రామంలో రామకృష్ణ కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ కేసులో అసలుసూత్రధారులు అధికార పార్టీకి సంబంధించిన ఉన్నత వర్గాలకు చెందిన వారే అన్నారు. అది సర్పంచ్‌ల కానుంచి మొదలుకొని సూత్రధారుల్లో ఎమ్మెల్యేకూడా ఉండడానికి అవకాశం ఉన్నదనే విషయం కుటుంబ సభ్యుల అభిప్రాయం అన్నారు. వెంటనే సూత్రధారులను బయటపెట్టి వారిమీద కూడా కేసు నమోదుచేసి ఎస్సీ ఎస్టీ యాక్టు పెట్టి సూత్రధారులను కూడా అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అధికార పార్టీ వారి అక్రమంగా నడిపిస్తున్న భూ దందాలను ఎదుర్కొనే విషయంలో ప్రజలను అప్రమత్తం చేసే విషయంలో లేదా రెవెన్యూ అధికారులను అప్రమత్తం చేసే విషయంలో రామ కృష్ణయ్య పాత్ర కీలకమైందన్నారు. రాష్ట్రంలో సంచలనం లేపిన ఒక దళిత ఉన్నతా ధికారికి సంబంధించిన హత్య ప్రభుత్వానికి నిజాయితీ ఉంటే కేసునమోదు చేయడంలేక విచారణకు ఆదేశించడమా ప్రభుత్వం తేల్చుకో వాలని అన్నారు. అదేవిధంగా కుటుంబానికి సంబంధించి చట్టపరంగా రావాల్సిన ఎస్సీ ఎస్టీ చట్టప్రకారం కోటిరూపాయల నిధి మంత్రి సహాయని నుంచి ఇవ్వాలని కోరారు. త్వరలో కమిషన్‌ను డీజీపీని హోంమంత్రిని కలిసి సూత్రదారులకు శిక్షపడేవిధంగా ముందుకు పోతామని ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళనకు సిద్ధపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ, ఎంఎస్‌పీ జిల్లా ఇన్‌చార్జి ఇనుముల నర్సయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పైసా రాజశేఖర్, ఎంఎస్‌పీ జిల్లా నాయకులు చుంచు రాజు, అల్వాల నర్సింగరావు, జేరిపోతుల సుధాకర్, సందెన రవీందర్, నాగరాజు, అనిల్ పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే బీజేపీ ప్రభుత్వ లక్ష్యం



**పాలకుర్తి, జూన్ 23 ప్రభాతవార్త :**
ప్రజా సంక్షేమమే బీజేపీ ప్రభుత్వ లక్ష్యమని బీజేపీ మండలశాఖ అధ్యక్షుడు కమ్మగాని శ్రీకాంత్ అన్నారు. ప్రధాని నరేంద్రమోదీ పాలన పూర్తయి తొమ్మిదేళ్లు పూర్తయిన సందర్భంగా సుపరిపాలనను పురస్కరించుకుని మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా శుక్రవారం మండలకేంద్రంలో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో ఇస్తున్న అనేక సంక్షేమ పథకాలు కేసీఆర్ ప్రభుత్వం తమవిగా చెప్పుకుంటు పబ్బంగ గడుపుతుందని అన్నారు. దేశంలో ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు కావాలనే లక్ష్యంతో అంత్యోదయ వ్యక్తి అభివృద్ధే లక్ష్యంగా మోడీ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు దుంపల సంపత్, నాయకులు కడుదల నిరంజన్, పెనుగొండ సోమేశ్వర్, పూజారిమహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్ది జీపీకి వైకుంఠ స్వర్గరథం అందచేత



**రఘునాథపల్లి, జూన్ 23 ప్రభాతవార్త :**
మండలంలోని వెల్ది గ్రామపంచాయతీకి రఘునాథపల్లి మండలకేంద్రానికి చెందిన వీరమల్లరాజేశ్వర రావు వారి తల్లిదండ్రులు కీ.వీరమల్ల లక్ష్మీ-శంకరయ్య జ్ఞాపకార్థం రూ.3లక్షల విలువైన వైకుంఠ స్వర్గరథం వాహనాన్ని శుక్రశారం విరాళంగా వెల్ది గ్రామానికి అందచేశారు. గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో వార్డుసభ్యులు గ్రామపెద్దల సమక్షంలో సర్పంచ్ కొయ్యడ మల్లేశ్‌కు వైకుంఠ స్వర్గరథం వాహనానికి సంబంధించిన పత్రాలను అందచేశారు. ఈసందర్భంగా దాతలను గ్రామస్థులు అభినందించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సింగిరెడ్డి తిరుమల్‌రెడ్డి, పెద్దగోని రాజు, కావటిరాజు, గువ్వ యాదలక్ష్మి, దర్శనాల రవి, పెండ్లి లావణ్యరెడ్డి, పంచాయతీ కార్యదర్శి నోముల సాయిబాబా, కారోబార్ కొయ్యడ భిక్షపతి, రంగు శ్రీనివాస్, బత్తిని మల్లేశ్, పెండ్లి సోమిరెడ్డి, వెంకట్‌రెడ్డి, ఆరెళ్లసత్తయ్య, తాడూరి సత్తయ్య, బుచ్చయ్య పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందచేత



**పాలకుర్తి, జూన్ 23 ప్రభాతవార్త :**
మండలంలోని ఈరవెన్ను గ్రామానికి చెందిన కోతి అంజమ్మ ఇటీవల మృతిచెందడంతో ఆ కుటుంబానికి శుక్రవారం ఆత్మీయ స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో 50కిలోల బియ్యం అందచేశారు. ఈసందర్భంగా సంస్థ నాయకులు మాట్లాడుతూ గ్రామంలో నిరుపేద కుటుంబాలకు తమ ఆత్మీయ స్వచ్ఛంద సేవాసంస్థ ద్వారా సహాయం అందచేయడం జరుగుతుందని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆసంస్థ సభ్యులు బిర్రు సోమేశ్వర్, ముస్కు కేశవరావు, ఏదునూరి మదర్, తొడుసు మల్లేశ్, జక్కులరాజు, అనంతుల పురుషోత్తం, యార రాజు, బిర్రు వెంకటేశ్వర్లు, అనుముల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ అధికారంలోకి రావాలని ఎమ్మెల్యేపూజలు



**చిల్పూర్ జూన్ 23 ప్రభాతవార్త :**
రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్స వాలలో భాగంగా నియోజకవర్గం లో ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య 21రోజుల పాటు చేపట్టిన పల్లె ప్రగతి నివేదన యాత్ర కార్యక్రమం గురువారంతో ముగియడంతో చిల్పూర్ పల్లెనిద్రతో బుగులు వేంకటేశ్వరుడి ఆశీర్వాదంతో నియోజకవర్గ ప్రజల భాగస్వామ్యం, పార్టీ శ్రేణుల సహకారంతో విజయవంతంగా ముగిసిందన్నారు. ఈసందర్భంగా చిల్పూర్ దేవాలయ శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామికి ఎమ్మెల్యే రాజయ్య స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా పార్టీ మూడవసారి అధికారంలోకి రావాలని స్వామివారిని కోరుకుని తలనీలాలు స్వామివారికి సమర్పించారు. కార్యక్రమంలో గుట్ట చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, పార్టీ అధ్యక్షులు భూక్య రమేష్‌నాయక్, మండలపార్టీ ఉపాధ్యక్షులు వెలుపల గట్టయ్య, మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు, శ్యాంసుందర్, రంగుహరీష్, గడ్డమీది వెంకటస్వామి, కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి, పోలెపల్లి రంజిత్‌రెడ్డి, సర్పంచ్ ఉద్దెమారి రాజ్‌కుమార్, మోతె శ్రీను, బొల్లం వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ పనులు ప్రారంభం



**చిల్పూర్, జూన్ 23 ప్రభాతవార్త :**
చిల్పూర్ మండలంలోని చిన్నపెండ్యాల గ్రామంలో 15లక్షల వ్యయంతో జడ్పీ నిధుల ద్వారా నూతనంగా నిర్మిస్తున్న సైడ్ డ్రైనేజీపనులకు జడ్పీచైర్మన్ సంపత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు లింగారెడ్డి, ఎంపీటీసీ ఉమా సమ్మయ్య, మండల రైతు కోఆర్డినేటర్ యాదగిరి, ఎంపీటీసీ సంపత్, గజ్జెల దామోదర్, వార్డుసభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కల



**స్టేషన్‌ఘన్‌పూర్, జూన్ 23 ప్రభాతవార్త :**
కాంగ్రెస్ పార్టీ నాయకులు కేసీఆర్‌ను విమర్శించే స్థాయి కాదని జడ్పీచైర్మన్ సంపత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలో మండల అధ్యక్షులు మాచర్ల గణేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సంపత్‌రెడ్డి మాట్లాడారు. గురువారం కాంగ్రెస్ నాయకులు సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేయడానికి కారణమేమిటని ప్రశ్నించారు. తెలంగాణ ఏవిధంగా అభివృద్ధి చెందిన విషయం కాంగ్రెస్ నాయకుల కళ్లకు కనిపించడం లేదా అని ఎద్దేవా చేశారు. అరవై ఏళ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ అభివృద్ధి చెందలేదని, తొమ్మిదేళ్ల కేసీఆర్ పాలనలో మాత్రమే రాష్ట్రం అభివృద్ధి చెందిందన్నారు. ప్రజాధనం ఎక్కడ దుర్వినియోగం జరిగిందో రుజువు చేయాలన్నారు. కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం ఏ పార్టీకూడా హర్షించలేదని పేర్కొన్నారు. కేసీఆర్ తెలంగాణలో ప్రవేశపెట్టిన పథకాల కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఉన్నాయా అని ప్రశ్నించారు. తెలంగాణ సోనియాగాంధీ ఇవ్వలేదని కొట్లాడి తెచ్చుకున్నామన్నారు. సోనియాగాంధీ వల్లనే 12మంది అమరులయ్యారని, దొంగే దొంగ అన్నట్లు కాంగ్రెస్‌పార్టీ నాయకుల పరిస్థితి ఉందన్నారు. మరోసారి సీఎం కేసీఆర్‌ను విమర్శిస్తే కాంగ్రెస్‌నాయకులను బీఆర్ఎస్ కార్యకర్తలు తరిమికొడతారని హెచ్చరించారు. సమావేశంలో సర్పంచ్‌లు తాటికొండ సురేష్‌కుమార్, ఎంపీటీసీ గుర్రంరాజు, బెల్లపు వెంకటస్వామి, మార్కెట్ వైస్‌చైర్మన్ చల్లాచందర్‌రెడ్డి, తోట సత్యం, మునిగెల రాజు, బాలరాజ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 25న జరిగే మేదరి కులస్తుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి



**పాలకుర్తి, జూన్ 23 ప్రభాతవార్త :**
ఈనెల 25న సిద్దిపేటలో జరిగే మేదరి కులస్తుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జనగామ జిల్లా మేదరి మహేంద్రసంఘం అధ్యక్షుడు నీలం సుధాకర్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలకేంద్రంలో మండల అధ్యక్షుడు రేపాల అశోక్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయనహాజరై మాట్లాడుతూ ఈనెల 25న సిద్దిపేట జిల్లకేంద్రంలో మేదరి సంఘం రాష్ట్ర నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర కార్యవర్గం అనుబంధ సంఘాల ప్రమాణ స్వీకారం మహోత్సవానికి రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి హరీష్‌రావు హాజరవుతారని తెలిపారు. కార్యక్రమానికి జిల్లాలోని మేదరి మహేంద్రసంఘం నాయకులు కుటుంబ సభ్యులు అంధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో సంఘం నాయకులు కృష్ణమూర్తి, టి.నరసింహులు, టి.రవి, టి.రాజు, షేర్ల విజయుడు, కల్లూరు భిక్షపతి, సోమయ్య, సారంగం, రేపాల శ్రీను, వెంకటేష్ పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**చిల్పూర్, జూన్ 23 ప్రభాతవార్త :**
మండలంలోని మల్కాపూర్ గ్రామంలో కనకం అఖిల్ రోడ్డుప్రమాదంలో మృతిచెందగా ఆయన భౌతికకాయాన్ని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి రూ.5వేలు ఆర్థికసాయం అందచేశారు. కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ పోలెపల్లి రంజిత్‌రెడ్డి, అలుగు అశోక్, ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలీలు రాజకీయ చైతన్యంతో ఐక్యతగా ముందుకు సాగాలి

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



పద్మశాలీలు రాజకీయ చైతన్యంతో ఐక్యతగా ముందుకు సాగాలని పద్మశాలి సంఘం పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ జడ్పిటిసి అయిల రమేష్, జిల్లాఉపాధ్యక్షుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరి మహేందర్ అన్నారు. శుక్రవారం మండలంలోని తొగర్రాయి గ్రామంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు ఎన్నికల కమిటీ చైర్మన్ గుండ మురళీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పద్మశాలి కులస్తులు, సభ్యులు అందరూ పాల్గొన్నారు. అనంతరం జరిగిన ఎన్నికల ప్రక్రియలో ఎన్నికలు జరుగగా తొగర్రాయి గ్రామ శాఖ అధ్యక్షునిగా గుండా కొమురయ్యను కులస్తులందరూ సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా గుండా వెంకటేశం, ఉపాధ్యక్షులుగా గుండా మహేందర్, గుండా రమేష్, కోశాధికారిగా ఆడేపు సదయ్య, కార్యదర్శిగా ఆడేపు శ్రీనివాస్, తుమ్మ రమేష్, ప్రచార కార్యదర్శిగా ఆడేపు రామస్వామిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం జరిగిన సమావేశంలో పెద్దలు మాట్లాడుతూ ఎన్నికలలో పద్మశాలీలు ఐక్యతగా ఉండి, రాజకీయ చైతన్యంతో ముందుకు సాగి అందరూ ఏకతాటిపై నిలబడి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామం, మండలంలో పద్మశాలీలో సర్పంచ్, జడ్పిటిసి, వార్డు సభ్యులలో పోటీ చేయాలని సూచించారు. జిల్లా సంఘం తప్పకుండా తమవంతు సహాయం అందిస్తుందని సూచించారు. పద్మశాలీలను ప్రభుత్వం చిన్న చూపుచూస్తుందని, పద్మశాలీలకు రాజకీయంలో కావాలని వెనుకకు నెట్టి వేస్తుందని ఆరోపించారు. పెద్దపల్లి నియోజక వర్గంలో దాదాపు 40వేల పద్మశాలీలు ఓట్లు ఉన్నప్పటికీ ఇప్పటికీ నియోజక వర్గంలో ఎవరికీ కూడా కమ్యూనిటీ హాల్ నిధులు మంజూరు చేయకపోవడం బాధాకరమని అన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన పాలక వర్గం భక్త మార్కండేయ శివాలయం టెంపుల్ నిర్మాణానికి స్థలాన్ని కని దేవాలయ నిర్మాణానికిఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మేర్గు యాదగిరి, సుల్తానాబాద్ పట్టణ అధ్యక్షుడు ఆడేపు అంబదాస్, పెగడ పరుశ రాములు, తుమ్మ లక్ష్మీనారాయణ, గుండ ప్రభాకర్, తుమ్మ శంకరయ్య, వార్డు మెంబర్ గుండ లక్ష్మీనారాయణ, ఎల్లె రాజ్‌కుమార్, గుండ వెంకటేశం, గుండా సతీష్, గుండా రామచంద్రం, గుండ సంపత్, గుండ రవీందర్, పెద్దఎత్తున పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన పాలక వర్గానికి జిల్లా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు.

# లారీ ఢీ కొని మూడు బర్రెలు మృతి

మంథని - ప్రభాతవార్త



మంథని మున్సిపల్ పరిధిలోని మంథని నుండి గంగాపురి వెళ్లే ధారిలో శుక్రవారం తెల్లవారు జామున టిప్పర్ లారీ ఢీకొని మూడు బర్రెలు మృతిచెందాయి. సిద్దపల్లి నుండి మంథని వైపు వస్తున్న టిప్పర్ టిఎస్ 02 యుసి 9996 నంబర్‌గల లారీ వేగంగా వచ్చి రొడ్డుపైన పోతున్న బర్రెలను ఢీకొనగా మూడు బర్రెలు అక్కడికక్కడే మృతిచెందగా మరో మూడు బర్రెల తీవ్రంగా గాయపడ్డాయి, కాగా భాదితుడు సింగనవేన లింగేష్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యప్తు చేస్తున్నారు. తనకు న్యాయం చేసి ఆదుకోవాలని భాదితుడు కోరుతున్నాడు.

## చనిపోయిన బర్రెలకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలి

మండలంలోని రచ్చపల్లి గ్రామానికి చెందిన సింగనవేన లింగేశ్ అనే రైతుకు చెందిన 6 బర్రెలను మంథని పట్టణ శివారులోని గిరిజన గురుకుల కళాశాల ముందు అతివేగంగా వచ్చి ఇసుకలారీ ఢీకొనగా మూడు బర్రెలు మృతిచెందాయని మరో మూడు బర్రెలు తీవ్రంగా గాయపడ్డాయని దీనికి కారణమైన డ్రైవర్‌పైన చట్టపరంగా చర్యలు తీసుకుంటూ భాదితునికి ప్రభుత్వ పరంగా నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి,సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేష్, నాయకులు ఆర్ల సందీప్, కిరణ్, శ్రీనివాస్‌లు భాదితులతో కలసి ఆందోళన చేశారు. అతివేగంగా వచ్చిచ మూడు



మూగజీవాల మరణానికి కారణమైన లారీ డ్రైవర్‌పైన చట్టపరంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# పదవీ విరమణ సన్మాన కార్యక్రమం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



కార్పొరేట్ సర్వే జిఎంగా విధులు నిర్వహించి ఈ నెలాఖరున పదవీ విరమణ పొఒందుతున్న గోవర్ధన్ రెడ్డికి సింగరేణి ఆర్జీ 2 కార్యాలయంలోని జిఎం ఛాంబర్‌లో సన్మాన కార్యక్రమాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా జిఎం ఎ.మనోహర్ హాజరై శాలువా కప్పి సన్మానించి, జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా జిఎం ఎ.మనోహర్ మాట్లాడుతూ గోవర్ధన్ రెడ్డి వివిధ హోదాలలో సింగరేణి సంస్థకు సేవలు అందించారని, పదవీ విరమణ పొందిన అనంతరం వారి శేష జీవితం అష్టఐశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో గడపాలని కోరుకున్నారు.కార్యక్రమంలో ఓసిపి 3 ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, వకీలుపల్లి గని ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, అఫీషియేటింగ్ ఎస్ఓటూజిఎం, ఏరియా రక్షణాధికారి బి.రవీందర్, ఏరియా ఇంజనీర్ నర్సింహా రావు, డిజిఎంపర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, ఓసిపి 3 ప్రాజెక్ట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్, డిజిఎం ఐఇ మురళీక్రిష్ణ, డిజిఎం స్టోర్స్ సుజన్ మెహ్రా, సీనియర్ సెక్యూరిటీ అధికారి పివి.రమణ, ఇతర అధికారులు చంద్రశేఖర్, వెంకట మోహన్, జె.సునీతా, ధనలక్ష్మిబాయ్, నర్సింగ రావు, చంద్రమౌళి, భాస్కర్, సదానందం, డాక్టర్ మహిపాల్, రంగారెడ్డి, చంద్రశేఖర్ తదితరులున్నారు.

# ఆన్ క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లిలోని ట్రినిటి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఉదయం 9.30గంటల ననుంచి సాయంత్రం 4గంటల వరకు 20కి పైగా బహుళ జాతీయ కంపెనీలతో ఆన్ క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు కళాశాల డైరెక్టర్ అకాడమీ డాక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ మణిగణేష్ తెలిపారు. ఈ రిక్రూట్మెంట్ డ్రైవ్‌ల ఉద్యోగ నియామకాలు చేపడుతారని, తమ కళాశాలలో బిటెక్, ఎంబిఎ ఉత్తీర్ణులైన 2019, 20, 21, 22, 23 విద్యార్థులు, ప్రస్తుతం చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు పాల్గొనాలని పేర్కన్నారు. క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్‌కు హాజరయ్యే వారు 6 సెట్ల ధ్రువీకరణ పత్రాలు వెంట తీసుకొని రావాలని అన్నారు. తమ కళాశాల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి తమ కళాశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ముఖ్య ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం రూపొందించడం జరిగిందని, దీన్ని అందరూ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డైరెక్టర్ అకాడమిక్స్నాప్ అశోక్‌కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.గణేష్, ఎఓ సురేష్, హెచ్ఓడిలు డాక్టర్ ఆరిఫ్, డాక్టర్ నటరాజన్, డాక్టర్ కౌసల్య, స్వాతి, ప్రభాకర్, రాంమోహన్, చొప్పరి వంశీ, మెనేజ్మెంట్ రిప్రజెంటేటీవ్ రాజిరెడ్డి తదితరులున్నారు.




# విద్యామహోత్సవ విజయ బావుటాకు సమిష్టిగా కృషి చేద్దాం

మంథని - ప్రభాతవార్త

మంథని పట్టణంలో 121వ వసంతాల మంథని విద్యా మహోత్సవంతో పాటు అపూర్వ విశేష సంచిక అవిష్కరణ కార్యక్రమాన్ని ప్రతిఒక్కరు విజయవంతం చేయాలని మంథని విద్యార్థి యువత అద్యక్షుడు కొండే ల మారుతి అన్నారు. శుక్రవారం మంథని విద్యార్థి యువత కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాటా్లడారు. రానున్న అక్టోబర్ రెండవ వారంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థుల జాబితాను తయారు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఇందుకోసం పూర్వవిద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. ఇంత వరకు విదేశాల్లోని పూర్వవిద్యార్థులు కొల్లారపు ప్రకాశ్‌రావు, రావికంటి శ్రీకాంత్,జి.రమణారెడ్డి, రేగల్ల రాధకృష్ణ, యెలిశెట్టి మోహన్ తదితరులు తమ పేర్లను నమోదు చేసుకున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ హైస్కూల్ విద్యార్థులు తాటి బుచ్చన్నగౌడ్, మాడిశెట్టి శ్యాంసుందర్, గడిపల్లి అజేయ్, మాచిడి రవితేజగౌడ్, ఇరుగురాల ప్రసాద్, షరీఫొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ పబ్లిక్ పాఠశాలల్లో 2కె రన్

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో ఒలంపిడ్ డే సందర్భంగా ఒలంపిక్ రన్ కార్యక్రమాన్ని పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ స్కూల్ పాఠశాలలోఅంతర్జాతీయ ఒలింపిక్ రోజు సందర్భంగా స్థానిక పోలీసు శాఖ వారి సహకారంతో సుల్తానాబాద్ మెయిన్ రోడ్డు మీదుగా 2కె రన్ నిర్వహించారు. డైరెక్టర్ మాటేటిఇ సంజీవ్ కుమార్, ప్రిన్సిపాల్ మాటేటి కృష్ణప్రియ టార్చ్‌ను వెలిగించి ఒలంపిక్ రన్ ప్రారంభించారు. ఒలంపిక్ రన్ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రపంచ ఐక్యత కోసం స్థాపించబడిన ఒలంపిక్ స్పూర్తిగా విద్యార్థులు కలిసి మెలిసి ఐక్యతతో చదువులో, క్రీడలో ఇలా అన్ని రంగాల్లో రాణిస్తూ దేశ అభివృద్ధికి దోహద పడాలని ఆదేశించారు. కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# వారంత సంతలో స్వచ్ఛతా పక్వాడా

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 ఆధ్వర్యంలో యైటింక్లయిన్‌కాలనీలోని షాపింగ్ కాంప్లెక్స్ ఏరియాలో స్వచ్ఛతా పక్వాడా కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎస్ఓటూజిఎం బచ్చ రవీందర్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. గురువారం నిర్వహించిన వారంత సంతలోని చెత్తా చెదారాన్ని శుభ్రం చేశారు. మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, సీనియర్ సెక్యూరిటీ అధికారి పివి.రమణ, డిజిఎం ఐఇ మురళీక్రిష్ణ, పర్యావరణ అధికారి సురేష్‌బాబు, ఇఇ సివిల్ ప్రతాపగిరి రాజు, పర్సనల్ అధికారి మండల శ్రీనివాస్, జెఇ సివిల్ రాధాక్రిష్ణ, యైటింక్లయిన్‌కాలనీ షాపింగ్ కాంప్లెక్స్ ఏరియా యాజమానులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లులో అగ్ని ప్రమాదం

## విలువైన సామాగ్రి దగ్ధం

**ధర్మపురి,ప్రభాతవార్త :**
ధర్మపురి మండలం తిమ్మాపూర్ గ్రామ సమీపాన గల ఓ పరాబాయిల్డ్ రైస్ మిల్లులో గురువారం రాత్రి ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం చోటుచేసుకుని రైస్ మిల్లులోని విలువైన సామాగ్రి దగ్ధమైంది. రైస్‌మిల్‌లోని వరి ధాన్యాన్ని పైకి తీసుకెళ్లే సమయంలో ఎలిమినేటర్లో మంటలు రావడంతో అందులో పనిచేసే వారందరూ భయాందోళనకు గురై బయటకు పరుగులు తీశారు. అగ్ని మాపక సిబ్బంది సమాచారం అందించగా వారు వచ్చి మంటలు ఆర్పివేశారు. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగింది. ఎలిమినేటర్‌లో ఉన్న పైపులు, ఇతర



సామాగ్రి అగ్నికి ఆహుతి అవగా సుమారు రూ.15 లక్షలు వరకు నష్టం జరుగవచ్చని శ్రీనివాస్ పేర్కొన్నారు.

---

## పేద కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన రజక సంఘం నాయకులు



**శంకరపట్నం, ప్రభాత వార్త:**
శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన తడిగొప్పుల వీరమ్మ అనే పేద వృద్ధురాలు మండల రజక సంఘం జిల్లా అధ్యక్షుడు దుబ్బాక రమేష్ ఆధ్వర్యంలో 10వేల రూపాయల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం మానకొండూరు నియోజకవర్గం అధ్యక్షులు కాల్వ మధు, రజక యువజన సమితి జిల్లా ఉపాధ్యక్షులు కాల్వ కిషన్, రజక సంఘం మండల అధ్యక్షుడు తాడిచెర్ల తిరుపతి, జాగృతి యువజన విభాగం నియోజకవర్గ కన్వీనర్ రాసమల్ల శ్రీనివాస్, నేరేళ్ళ సంతోష్ కుమార్, పావురాల క్రాంతి, కల్లెపల్లి కిరణ్, పావుల శ్రీనివాస్, దండు కొమురయ్య, నాంపల్లి వీరమల్లు, దండు పెద్ద రవి, నేరేళ్ళ సదయ్య, కాల్వ రవి, దండు చిన్న రవి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అవార్డులు సాధించిన ఉపాధ్యాయరాలిని అభినందించిన ఎమ్మెల్యే



**మల్యాల, ప్రభాత వార్త:**
మల్యాల మండలం రామన్నపేట జడ్పి హైస్కూల్ లో హిందీ పండిత్ గా విధులు నిర్వహిస్తున్న అనంతుల సదాలక్ష్మి పలు సామాజిక, మానవత్వ హక్కుల కోసం చేస్తున్న కృషిని గుర్తించి అనేక అవార్డులు పొందడం పట్ల చొప్పదండి ఎమ్మెల్యే రవిశంకర్ అభినందించారు. ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ సమాజ సేవ, సామాజిక బాధ్యతలు హక్కులపై ఇటీవల ఉపాధ్యాయురాలు సదాలక్ష్మికి హైదరాబాద్ గాన సభ వేదికపై ఏపిజే అబ్దుల్ కలాం అవార్డు, డాక్టరేట్, నెల్సన్ మండేలా అవార్డులు సాధించడం పట్ల ఎమ్మెల్యే రవి శంకర్ ప్రశంసిస్తూ ఈ మేరకు సదాలక్ష్మిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రామ్ మోహన్ రావు, సర్పంచ్ గడ్డం జలజ మల్లారెడ్డి, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఆజారుద్దీన్, పాఠశాల విద్యా కమిటి చైర్మన్ కోరుట్ల రవి పాల్గొన్నారు.

## ఈనెల 25న విజయవాడలో జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ సమావేశం

### సభ్యులందరు హాజరు కావాలి

### రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్‌రావు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ జాతీయ స్థాయి సమావేశంతో పాటు అవార్డు ఫంక్షన్ ఈనెల 25 ఆదివారం విజయవాడలో జరుగుతుందని సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అయిల్నేని శ్రీనివాస్‌రావు ప్రకటనలో తెలిపారు. విజయవాడలో మాకినేని బసవపున్నయ్య ఆడిటోరియంలో సమావేశం జరుగుతుందని ఇందులో జాతీయ చైర్మన్ సంపత్‌కుమార్, వైస్ చైర్మన్ కృష్ణ కిషోర్‌తో పాటు జాతీయ, రాష్ట్ర స్థాయి సంఘం నాయకులు, ఇతర ప్రముఖులు హాజరవుతున్నారని తెలిపారు. కావున సంఘం భాధ్యులు, సభ్యులు హాజరై నాయకులు ఇచ్చే ముఖ్యమైన సమాచారాన్ని తెలుసుకొని సమాజానికి అందించాలని శ్రీనివాస్‌రావు కోరారు.

## ఫార్మా కంపెనీలో ఉద్యోగాల కొరకు జూన్ 28న జగిత్యాలలో జాబ్ మేళా

### నోడల్ అధికారి బి.నారాయణ

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
హైదరాబాద్‌లో గల ప్రముఖ ఫార్మా కంపెనీ అయినటువంటి ఎమ్ఎస్ఎన్ లాబోరటోరీస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈనెల జూన్ 28 తేదినా జగిత్యాలలో బుధవారం ఉదయం 9 గంటల నుండి ఇంటర్వ్యూలు జరుగునని నోడల్ అధికారి, బి.నారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్హతలు ఇంటర్మీడియట్ ఎంపిసి, బైపిసి 2022-23 విద్యా సంవత్సరంలో పాసైన అభ్యర్థులకు మాత్రమే పురుషులు, స్త్రీలు 20 సంవత్సరాల లోపు ఉన్నవారు అర్హులు. వేతనం 11,000/- నెలకు ఉంటుందని అన్నారు. సబ్సిడీస్ క్యాంటీన్ హాస్టల్ వసతి కలదని తెలిపారు. కంపెనీ నుండి ఫ్రీ ట్రాన్స్‌పోర్ట్ సదుపాయం కలదు. సెలెక్ట్ అయిన విద్యార్థులకు కంపెనీ వారి నిధులచే ప్రముఖ యూనివర్సిటి నుండి 3 సంవత్సరాల డిగ్రీ చదివించబడుతుంది. మరిన్ని వివరాలకు సంప్రదించండి 9182063878.

## ఉపాధ్యాయ దంపతుల ఔదార్యం

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**
తిప్పన్నపేట ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలోని 1 నుండి 5వ తరగతి విద్యార్థులకు శుక్రవారం రోజున అవోపా జగిత్యాల జిల్లా మహిళా అధ్యక్షురాలు అయిత అనిత మోటూరి శ్రీనివాస్ ఉపాధ్యాయ దంపతులు రూ.10 వేలు విలువగల నోటుబుక్కులను, పెన్నులను అందించారు. జగిత్యాల ఎమ్ఈవో గాయత్రి మాట్లాడుతూ పేద విద్యార్థులకు అండగా ఉండటం వీరి సహృదయానికి తార్కాణం అంటూ వారి ఉదారస్వభావాన్ని కొనియాడారు. గ్రామ సర్పంచ్ రౌతు జయ, ఎంపిపి ములాసపు లక్ష్మిలు వీరి సేవాభావం స్పూర్తిదాయకమని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు సరంజామా, సునీల్‌రావు, శేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేంద్రం అమలు చేస్తున్న పథకాలపై బిజెపి నాయకుల ప్రచారం



**మల్యాల, ప్రభాత వార్త:**
కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాలలో చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు దేశ ప్రగతి వివరాలను మల్యాల మండలం బిజెపి నాయకులు కరపత్రాల రూపంలో ఇంటింటా తిరిగి ప్రచారం నిర్వహిస్తున్నారు. శుక్రవారం మల్యాల మండల బిజెపి అధ్యక్షులు నేరేళ్ళ శ్రావణ్ ఆధ్వర్యంలో నాయకులు పలు వార్డులలో తిరిగి కేంద్రం ప్రవేశపెట్టిన వివిధ పథకాలు తొమ్మిది సంవత్సరాలలో సాధించిన ప్రగతి వివరాలకు సంబంధించిన కరపత్రాలను అందజేస్తూ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి రాచర్ల రమేష్, కార్యదర్శి గాజుల మల్లేశం, కిసాన్ మోర్చా అధ్యక్షులు గాండ్ల శ్రీనివాస్, ఓబిసి జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి వెంకటస్వామి యాదవ్, నాయకులు గంగాధర్, చక్రం నీలం రవి, బండారి రాజు, సంకుర్తి వేణు, గంగిశెట్టి రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## మల్యాలలో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్



**మల్యాల, ప్రభాత వార్త:**
కాశ్మీర్ ను మనం భారతదేశంలో కలపడానికి కోసం అఖండ భారత్ ధ్యేయంగా ఎక్ దేష్మే ధోనిశన్, దో విదాన్, దొ ప్రదాన్ నహి చలాగా అని ప్రాణాలు అర్పించిన భరతమాత ముద్దుబిడ్డ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా శుక్రవారం ఆయన చిత్రపటానికి మల్యాల మండల బిజెపి నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు నేరేళ్ళ శ్రావణ్, ప్రధాన కార్యదర్శి మల్లేశం, ఓబిసి జిల్లా ఉపాధ్యక్షులు వెంకటస్వామి యాదవ్, కిసాన్ మోర్చా అధ్యక్షులు గాండ్ల శీను, సైదులు, గంగాధర్, చక్రం, నీలం రవి, రాజు, వేణు, రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ మొక్కల వలన రైతులకు అధిక లాభం

### - హార్టికల్చర్ అధికారి జ్యోతి

**ఓదెల, ప్రభాత వార్త:**



ఆయిల్ ఫామ్ మొక్కల వలన రైతులకు అధిక లాభం పొందవచ్చునని హార్టికల్చర్ అధికారి జ్యోతి తెలిపారు. మండలంలోని మడక గ్రామంలో నోముల వనరెడ్డి వ్యవసాయ భూమిలో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటారు. ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ పెద్దపల్లి ఆధ్వర్యంలో మడక గ్రామ రైతు నోముల వనరెడ్డి యొక్క రెండున్నర ఎకరాల వ్యవసాయ భూమిలో ఆయిల్ ఫామ్ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా హార్టికల్చర్ అధికారి జ్యోతి మాట్లాడుతూ.... రైతులు ఆయిల్ ఫామ్ మొక్కలు పెట్టడం వలన తక్కువ పెట్టుబడితో లాభం పొందవచ్చని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమానికి హార్టికల్చర్ అధికారి జ్యోతి, అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్స్ సంధ్య, సతీష్, ఓదెల ఆయిల్ ఫామ్ ఫీల్డ్ ఆఫీసర్ అరవింద్, ఫినోలెక్స్ ఫీల్డ్ ఆఫీసర్ ఎంపిటిసి నోముల పద్మావతి, ఇంద్రరెడ్డి, ఉప సర్పంచ్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# కేంద్రం అమలు చేస్తున్న పథకాలను వివరించిన గొట్టేముక్కల సురేష్ రెడ్డి



**ఓదెల, ప్రభాత వార్త:**
ఓదెల మండలం ప్రధానమంత్రి నరేంద్రమోడీ పాలన 9 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన " ఇంటింటికి బిజెపి " కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఓదెల మండలం మడక గ్రామంలో బూత్ నెంబర్లు 153, 154 పరిధీలో ఇంటింటికి బిజెపి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కల సురేష్ రెడ్డి పాల్గొని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్రంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి ఇంటింటికి వెళ్ళి సేవా, సుపరిపాలన, పేదల సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈనెల 22 నుండి 30 వరకు ప్రతిరోజు బూత్ పరిధీలో 100 కుటుంబాలను కలిసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 9 ఏండ్ల సుపరిపాలనలో సాధించిన అద్భుతాలను ప్రజలకు వివరించడం జరుగుతుందని, పార్టీ ఆదేశానుసారం పెద్దపల్లి నియోజకవర్గ పరిధీలోని మడక 153, 154 వ బూత్ పరిధీలో 100 కుటుంబాలను కలిసి కరపత్రాలు పంచి, డోర్ స్టిక్కర్లు అంటించి ప్రతి ఒక్కరి మొబైల్ నుండి 9090902024 నంబర్ కి మిస్‌కాల్ ఇప్పించి ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు వివరించడం తో పాటు రాష్ట్ర సిఎం కేసీఆర్ చేస్తున్న అవినీతి అక్రమాలను ప్రజలకు వివరించి రాబోయే ఎన్నికల్లో బిజెపి కి ఓటు వేయాలని, తెలంగాణ అభివృద్ధి కేవలం భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమని సురేష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండపాక నర్సింహ చారి, పూదరి సందీప్, మాజీ ఎంపిటిసి మాటూరి రవి, తూడి సంపత్, నోముల రమణా రెడ్డి, నెదురు రాజయ్య, కోరుకంటి వంశీ, సిరిసెటి కిరణ్; నెదురు రాజు, గోసిక విష్ణు, కునారపు మధునయ్య, రాయననేని నర్సయ్య, తుడి రాజయ్య, నూనె రాజు, ఐత రాములు, తుడి అజయ్, బండారు భీమయ్య, గజర్ల రాజమల్లు, మ్యాకాల సూచిత్, చందు రెడ్డి, వాసం మహేష్, పెరవేని రాకేష్, మేకల సోను, గోశిక రాజయ్య, ఆనంద్, ప్రమోద్, మనోహార్ పాల్గొన్నారు.

# పోతారంలో గ్రామాన్ని దత్తత తీసుకున్న వైద్య కళాశాల విద్యార్థులు



**మల్యాల, ప్రభాత వార్త:**
మల్యాల మండలం పోతారం పల్లె ధవాఖానా లోని 150 కుటుంబాలను 3 ఏళ్ళ పాటు వైద్య విద్యార్థులు దత్తత తీసుకున్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాలకు చెందిన జూనియర్ వైద్య విద్యార్థులు తమ వైద్య విద్య శిక్షణలో భాగంగా శుక్రవారం మండలంలోని పోతారం గ్రామంలోని 150 కుటుంబాలను దత్తత తీసుకున్నారు. ఈ మేరకు ప్రతి విద్యార్థి దత్తతలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్ళి కుటుంబాలోని సభ్యులందరి ఆరోగ్య సమస్యలు, వ్యాధుల వివరాలను మొదటి దశలో నమోదు ప్రారంభించారు. తిరిగి నెల తర్వాత రెండవ దశ సర్వేలో ఆరోగ్య వివరాలను సమగ్రంగా రూపొందించి ప్రతి నెల కుటుంబాన్ని సందర్శించి మూడు ఏళ్ళ కాల పరిమితిలో ఆయా కుటుంబాల ఆరోగ్య పరిరక్షణపై పూర్తిస్థాయిలో అవగాహన పొందడంతో పాటు తీసుకోవాల్సిన చికిత్సలను వైద్య సేవలపై అవగాహన కల్పిస్తారు. ఇలా మూడేళ్ళలో ప్రతి కుటుంబాన్ని సంపూర్ణ ఆరోగ్య కుటుంబంగా తీర్చిదిద్దడానికి ప్రతి విద్యార్థి కృషి చేయాల్సి ఉంటుంది. దత్తత కుటుంబాల సర్వే కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాసమల్ల హరీష్, ఎంపిటిసి గంగాధర్, పల్లె దవాఖానా వైద్యురాలు రాధ, మెడికల్ కళాశాల హెచ్ఓడి రాహుల్, సూపర్‌వైజర్ రత్నాకర్, పోతారం ఆరోగ్య ఉప కేంద్రం ఏఎన్ఎం శైలజ రాణి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## సింగిల్ విండో చైర్మన్ పై వీగిన అవిశ్వాసం



**శంకరపట్నం, ప్రభాత వార్త:**
సింగిల్ విండో చైర్మన్ కేతిరి మధుకర్ రెడ్డి పై శుక్రవారం అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. చైర్మన్ పై గత నెల పాలకవర్గ సభ్యులు అవిశ్వాసం ఏర్పాటు చేయాలని తీర్మానించి సంబంధిత డిసిఓ కి నోటీస్ అందజేశారు. నోటీసులు స్వీకరించిన డిసిఓ శ్రీమాల శుక్రవారం బలనిరూపణ సమావేశానికి హజరు కావాలని నోటీసులు అందజేశారు. దీంతో సహకార సంఘం డిసిఓ ఎన్నికల అధికారి శ్రీమాల నిబంధనల మేరకు అవిశ్వాస సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు 8 మంది డైరెక్టర్లు సమావేశానికి హజరు కాక నిబంధనల ప్రకారం టు బై థర్డ్ మెజార్టీని 9 మంది డైరెక్టర్లు హజరు కావాలని, 8 మంది డైరెక్టర్లు హజరవడంతో ఎన్నికల అధికారిని ఇచ్చిన గడువు వరకు వేచియుండి అనంతరం చైర్మన్ అవిశ్వాసం వీగి పోయిందని ఆమె ప్రకటించారు. ఈ సందర్భంగా డిసిఓ శ్రీమాల మాట్లాడుతూ.... మరో ఏడాది పాటు అవిశ్వాసం పెట్టే అవకాశం, తాము ప్రభుత్వ నిబంధనల ప్రకారమే అవిశ్వాస సమావేశం నిర్వహించామని వివరించారు. ప్రస్తుత చైర్మన్‌గా కేతిరి మధుకర్ రెడ్డి కొనసాగుతారన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్టర్ శైలజ, నోడల్ అఫీసర్ రామచంద్రం, సీనియర్ ఇన్స్పెక్టర్ రమ్య, సంఘం సీఈవో వేణుమాధవ్, అసిస్టెంట్ సీఈవో పోలు వీరస్వామి, సిబ్బంది సతీష్, మహేందర్ ఉన్నారు. ఈ ఎన్నికకు స్థానిక ఎస్ఐ ఆధ్వర్యంలో పిఏసిఎస్ కార్యాలయం ఎదుట బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఉత్తమ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడికి సన్మానం

**ఓదెల, ప్రభాత వార్త:**
ఓదెల మండల కేంద్రంలో ఓదెల మండల విద్యవనరుల కేంద్రంలో ఎంఈవో ఆరెపల్లి రాజయ్య ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... తెలంగాణ ఆవిర్భావ దశాబ్ద ఉత్సవాలలో విద్యాదినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ అలాగే ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి, ఓదెల, శ్రీరాంపూర్ ఎంఈవో ఆరెపల్లి రాజయ్య చేసిన సేవలను గుర్తించి ఈనెల 20న పెద్దపల్లిలో సన్మానం చేశారు. జిల్లాలో ఉత్తమ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా సన్మానం పొందిన ఆరెపల్లి రాజయ్య ను శుక్రవారం ఓదెల మండల విద్యా వనరుల కేంద్రంలో ఎమ్మార్సీ సిబ్బంది, సీఆర్పీలు శాలువాతో సత్కరించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ వెంకటేష్, సిసిఓ లగిశెట్టి కుమార్, సీఆర్పీలు ఆది తిరుపతి, ఓంకార్, రాజేందర్, రజిత పాల్గొన్నారు.



## వరద కాలువలో ఎలాంటి చెత్త చెదారం వేయకూడదు

**- జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు**



**జమ్మికుంట, ప్రభాత వార్త:**
వరద కాలువలో ఎలాంటి చెత్తాచెదారం వేయకూడదని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు హౌసింగ్ బోర్డ్ కాలనీవాసులకు సూచించారు. జమ్మికుంట మున్సిపల్ పరిధీలోని 6వ వార్డు హౌజింగ్ బోర్డు కాలనీలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, స్థానిక కౌన్సిలర్ శ్రీపతి నరేష్ ఆధ్వర్యంలో రానున్న వర్షాకాలం దృశ్య కాలనీ వాసులు ఇబ్బంది పడకుండా ఉండడం కోసం ప్రతి వర్షాకాలంలో ఏర్పడే డ్రైన్ సమస్యలు ఈ వర్షాకాలం తలెత్తకుండా ఉండేందుకు ముందు జాగ్రత్తగా హౌజింగ్ బోర్డు కాలనీలో డ్రైన్ మొత్తం క్లీన్ చేయించారు. కాలనీవాసులు వర్షాకాలం దృశ్య డ్రైన్ లో ప్లాస్టిక్ కవర్లు కానీ, వాటర్ బాటిల్స్ కానీ డ్రైన్‌లో పడేయకుండా చూడగలరని కాలనీవాసులకు జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ బి. శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్ శ్రీపతి నరేష్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో ఘనంగా భీమదేవరపల్లి బ్రాంచ్ సినిమా వేడుకలు



**జమ్మికుంట, ప్రభాత వార్త:**
జమ్మికుంట పట్టణంలోని మురళి థియేటర్ లో శుక్రవారం భీమదేవరపల్లి బ్రాంచ్ సినిమా వేడుకలు ఘనంగా నిర్వహించారు. కనపర్తి గ్రామానికి చెందిన చెప్యాల రమేష్ రచయితగా డైరెక్టర్‌గా తీసిన భీమదేవరపల్లి బ్రాంచ్ సినిమా శుక్రవారం విడుదల అవుతుండడంతో ఈ సందర్భంగా డైరెక్టర్ రమేష్ అమ్మ, నాన్న, అన్నయ్యలు ఇతర బంధువులు మురళి థియేటర్ కు విచ్చేసి కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మారుమూల ప్రాంతానికి చెందిన రమేష్ సినిమా రంగంలో రాణించాలని భీమదేవరపల్లి బ్రాంచ్ అఖండ విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటాన్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు చెప్యాల వైకుంఠం, చెప్యాల కమల, చెప్యాల లక్ష్మి, కుటుంబ సభ్యులు సదయ్య, శ్రీనివాస్, పద్మ, సుజాత, మురళి టాకీస్ మేనేజర్ అరువూరి శ్రీనివాస్, రాజు, పెరుమాండ్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ పాఠశాలకు ఎంపికైనా మల్యాల విద్యార్థి



**మల్యాల, ప్రభాత వార్త:**
మల్యాల మండల కేంద్రానికి చెందిన మారు లింగారెడ్డి కుమార్తె మారు అనన్య అనే విద్యార్థి చొప్పదండిలోని నవోదయ విద్యాలయంలో ఆరవ తరగతికి ఎంపికైంది. అనన్య రెడ్డి మల్యాలలోని మణికంఠ పాఠశాలలో ఐదవ తరగతి చదివి గత ఏప్రిల్ 29 చొప్పదండి నవోదయ విద్యాలయం నిర్వహించిన అర్హత పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించింది. ఈ మేరకు నవోదయ విద్యాలయం అర్హత పరీక్ష ఫలితాలను వెల్లడించగా అనన్య ఆరవ తరగతిలో ఎంపిక కావడం పట్ల శుక్రవారం విద్యార్థిని పాఠశాల కరస్పాండెంట్ ప్రతాప్, కిషన్ రావు, వనజ లు అభినందించారు.

# బాధిత కుటుంబానికి రెండు లక్షల ఆర్ధిక సాయం అందజేత



చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన శనిగరం ఆంజనేయులు అనే యువకుడు గత ఏప్రిల్ నెలలో హుస్నాబాద్‌లో జరిగిన కర్ణగంటి మంజులారెడ్డి క్రికెట్ టోర్నమెంట్‌లో ఫీల్డింగ్ చేస్తూ మరణించిన విషయం తెలిసిందే. టోర్నమెంట్ నిర్వహణలో భాగంగా మరణించిన కారణంగా కర్ణగంటి మంజులారెడ్డి మృతుడి కుటుంబానికి ఏప్రిల్ నెలలో ఇచ్చిన 50వేల రూపాయలతో బాటుగా శుక్రవారం రోజున మరో 2లక్షల రూపాయలను అందజేసి ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకున్నారు. బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించడం పట్ల గ్రామస్థులు మంజులారెడ్డిని ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీమూర్తి రమేష్, ఉపసర్పంచ్ జంగ శ్రీనివాస్‌రెడ్డి, మంజులరెడ్డి యువసేన అధ్యక్షులు మంద శ్రీనివాస్, సభ్యులు రవీందర్‌రెడ్డి, కక్కెర్ల అవినాష్, నరేష్, శ్రావణ్‌రెడ్డి, సురేష్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## నా నేస్తం ట్రస్టును ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరు సేవాభావం పెంచుకోవాలి

### - ఎంపిపి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్, సర్పంచ్



ఎలిగేడు, ప్రభాత వార్త:

1987 - 88 లో 10వ తరగతి విద్యార్థులు ఒక మంచి లక్ష్యంతో నా నేస్తం ట్రస్టును ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని ఎలిగేడు ఎంపిపి తానుపర్తి స్రవంతి మోహన్ రావు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగా రేణుక రాజనర్సయ్య, సర్పంచ్ సింధూజ లు అన్నారు. శుక్రవారం ఎలిగేడు మధుర ఫంక్షన్ హాల్ లో ఎలిగేడు మండల ప్రజలకు వైకుంఠ రథాన్ని అంకితం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... మానవ సేవే మాధవ సేవ అనే స్ఫూర్తితో తమ సొంత డబ్బులను తెచ్చిస్తూ ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తూ నా నేస్తం ట్రస్ట్ పలువురి మన్ననలు పొందుతుంది అన్నారు. మండల ప్రజలు వైకుంఠ రథం లేక ఇబ్బందులు పడుతున్న సమస్యను గుర్తించి నా నేస్తం ట్రస్ట్ సభ్యులతో దాతలతో మాట్లాడి వారి సహకారంతో శుక్రవారం వైకుంఠ రథాన్ని అందుబాటులోకి తేవడంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. విస్తృత పరిచి జిల్లా స్థాయిలో మంచి గుర్తింపు పొందాలని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు మాడ కొండల్ రెడ్డి, సర్పంచ్ హర్షణపల్లి వెంకటేశ్వర్ రావు, ఎలిగేడు సింగిల్ విండో చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, ఎలిగేడు ఉప సర్పంచ్ వెంకటేశ్వర్ రావు, సింగిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, దుగ్యాల సంతోష్ రావు, ఎంపివో అనిల్ రెడ్డి, నా నేస్తం ట్రస్ట్ అధ్యక్షుడు పెంట శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వెంగల్దాస్ అశోక్, మాజీ అధ్యక్షులు దేవసాని శ్రీనివాస్, కట్ల సత్యం, బూర్ల వెంకటేశ్వర్లు, ట్రస్ట్ సభ్యులు సుధాకర్ రావు, వీరగోని లక్ష్మినారాయణ, భూసారపు శ్రీనివాస్, రంగు రాములు, రమేష్, మల్లేశంతో పాటు పూర్వ విద్యార్థులు సతిసమేతంగా, దాతలు టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల వెన్నంటే బిఎంఎస్

## సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు సత్తయ్య



గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి కార్మికుల వెన్నంటే సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ ఉంటుందని యూనియన్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య అన్నారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2వ గనిపై యూనియన్ గేట్ మీటింగ్ శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బొగ్గు గని కార్మికులకు ఇచ్చిన హామీ మేరకు మెరుగైన వేతనం, అలవెన్సులు చారిత్రాత్మకమైన ఒప్పందం చేస్తామని బిఎంఎస్ తెలిపిన విధంగా కృషి చేసిందని అన్నారు. జూన్ నెల నుంచి కొత్త జీత భత్యాల చెల్లింపులకు కోల్ మినిస్ట్రీ నుంచి ఆదేశాలు జారీ చేయించి కోల్ సెక్రటరీ ద్వారా కోల్ ఇండియా చైర్మన్‌కు, సంబంధిత సంస్థలకు ఆదేశాలు జారీ చేసేందుకు కోల్ మినిస్టర్ ప్రహ్లాద్ జోషితో బిఎంఎస్ జాతీయ నాయకులు కొత్తకాపు లక్ష్మారెడ్డి సంప్రదింపులు జరిపి కృషి చేయడం జరుగుతుందని అన్నారు. వేజ్‌బోర్డు బకాయిలు సింగరేణి కార్మికులకు చెల్లించేందుకు యాజమాన్యంపై ఒత్తిడి తెస్తామని, త్వరలోనే చెల్లించేందుకు బిఎంఎస్ పరంగా కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్రప్రభుత్వ నుంచి సింగరేణి సంస్థకు రావాల్సిన విద్యుత్, బొగ్గు బకాయిలు 25వేల కోట్ల రూపాయలు వెంటనే చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సింగరేణి వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంస్థ పరంగా వచ్చిన వాస్తవ లాభాలపైన 35శాతంవాటాను జాప్య చేయకుండా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఆకుల హరిణ్, వై.సారంగపాణి, మాదాసి రవీందర్, పెంచాల వెంకటస్వామి, ఎల్లావుల కోటయ్య, పోతరబోయిన విజయ్ కుమార్, పోలు యాదగిరి, ఎర్రవెల్లి రమేష్, ఆరెల్లి వెంకట రాజం, ఆకుల కోటేష్ తదితరులున్నారు.

## సల్కునూరు ప్రాథమిక ఆరోగ్యఉపకేంద్రం నిర్మాణ పనులకు శంకుస్థాపన

వేములపల్లి జూన్ 23 ప్రభాతవార్త

అందుబాటులో ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని సల్కునూరు గ్రామపంచాయితీ సర్పంచ్ అంకెపాకరాజు, ఎంపిటిసి గడ్డం రాములమ్మవెంకన్నయాదవ్ అన్నారు. శుక్రవారం వేములపల్లి మండల ం సల్కునూరు గ్రామంలోరూ.20లక్షల వ్యయంతో నూతనంగా నిర్మాణం చేయనున్న ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం పనులకు శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి అసిస్టెంట్ ఇంజనీరింగ్‌చిల్లంచర్ల ఆదినారాయణ, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం అంకెపాక జనార్ధన్‌లతోపాటు గ్రామపంచాయితీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



# యువజన సమ్మేళనం విజయవంతం చేయండి..

కోనరావుపేట,ప్రభాతవార్త

ధర్మారంలో నిర్వహించే యువజన సమ్మేళనంను విజయవంతం చేయాలని బీఆర్ఎస్‌వై నాయకుడు ముష్నం జీవన్ గౌడ్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ యువజనలంతా సంఘటితం కోసం ఈ సమ్మేళనంలో చర్చిండం జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం యువకులు తమ విధి,విధానల పట్ల సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ నాయకుడు చల్మెడ లక్ష్మినరసింహారావు విచ్చేయనున్నారని అన్నారు. ధర్మారంలోని శ్రీ శ్రీనివాస్ కళ్యాణ మండపంలో నిర్వహించే ఈ సమ్మేళానికి మండలంలోని ప్రతి ఒక్కరూ హాజరై, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో నాయకులు గంగసాని రమణారెడ్డి తదితరులు ఉన్నారు.

## సమస్యలను తెలుసుకున్న కాంగ్రెస్ నాయకురాలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని కూరగాయల మార్కెట్‌లో వ్యాపారులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సతీమణి కాంగ్రెస్ నాయకురాలు మనాలీ రాజ్‌ఠాకూర్ తెలుసుకున్నారు. శుక్రవారం గోదావరిఖనిలోని కూరగాయాల మార్కెట్‌ను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా వ్యాపారులను, ప్రజలను కలుస్తూ మార్కెట్లో ఎదురవుతున్న సమస్యలను తెలుసుకొని, వాటి పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ఆమె వెంట కార్పొరేటర్ గాదం విజయతోపాటు పలువురు నాయకులున్నారు.

# కోర్టులో మందు బాబులు హాజరు-జరిమానా

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

మద్యం సేవించి మరోసారి దొరికితే జైలుకే పంపించడం జరుగుతుందని జగిత్యాల టౌన్ సిఐ నటేష్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణంలో వివిధ ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలను నడుపుతున్న 26 మంది పట్టుబడ్డట్లు ట్రాఫిక్ ఎస్సై రామచంద్రం పేర్కొన్నారు.శుక్రవారం జగిత్యాలలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 26 మందిని పట్టుకొన్నామని వీరందరినీ కోర్టులో హాజరుపరుచగా వీరందిరికీ కోర్టు 26 వేల జరిమాన విధించడం జరిగిందని ట్రాఫిక్ ఎస్సై పేర్కొన్నారు.వీరందరికీ సిఐ నటేష్ కుమార్ కౌన్సిలింగ్ ఇచ్చారు.మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిగే ప్రమాదాల్లో మీపై ఆధారపడ్డ కుటుంబాలు ఇబ్బందుల్లో పడుతాయని సిఐ అన్నారు.ఇలాంటి తప్పిదాలు మరోసారి చేసేముందు మీపై మీ కుటుంబాలు ఆధారపడ్డాయన్న విషయాన్ని మరిచిపోరాదని సిఐ నటేష్ కుమార్ హితబోధ చేశారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు ఉన్నారు.

## సమీకృత మార్కెట్ ఏర్పాటు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని వినతి

దేవరకొండ,23జూన్,ప్రభాతవార్త:

పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో సమీకృత వెజ్ నాన్ వెజ్ మార్కెట్ యార్డు నిర్మాణం చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో శుక్రవారం నల్లగొండ కలెక్టరేట్‌లోని డిఐఈవో కార్యాలయంలో సూపరిండెంట్ జ్యోతికి వినతి పత్రం అంజేశారు.ఈ సందర్భంగా కళాశాలలో మార్కెట్ నిర్మాణం జరిగితే భావితరాల విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలను వివరించారు. వినతి పత్రం అందజేసినవారిలోఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు, కార్యదర్శి ముదిగొండ మురళికృష్ణ, జమీర్ ఉన్నారు.

# దశాబ్ధి ఉత్సవాల పేరుతో ప్రచారం నిర్వహించిన బిఆర్ఎస్

## టిఎల్పి రాష్ట్ర అధ్యక్షుడు గొర్రె రమేష్

గోదావరిఖని, ప్రభాతవార్త.

దశాబ్ధి ఉత్సవాల పేరుతో ప్రజాధనం దుర్వినియోగం చేస్తూ బిఆర్ఎస్ పార్టీ ప్రచారం నిర్వహించుకుందని తెలంగాణ లేబర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గొర్రె రమేష్ అన్నారు. గోదావరిఖని ప్రెస్క్లబ్లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ లేబర్ పార్టీ ఆధ్వర్యంలో దశాబ్ధి ఉత్సవాలకు కౌంటర్గా దశాబ్ధి ఉత్సవాలను నిర్వహించడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 9 సంవత్సరాలు పూర్తయి పదో సంవత్సరంలోకి అడుగు పెట్టిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడ అభివృద్ధిజరిగిందో వివరిస్తే టిఎల్పి ఆధ్వర్యంలో ఎక్కడ అభివృద్ధి జరగలేదని తెలిపామని అన్నారు. దశాబ్ధిఉత్సవాల పేరుతో ప్రజలకు మాయ మాటలు చెప్పి మోసం చేస్తూ మళ్లీఅధికారంలోకి రావాలని బిఆర్ఎస్ చూస్తుందని, అయినా ప్రజలు బిఆర్ఎస్ నమ్మే పరిస్థితుల్లో లేరని అన్నారు. రానున్న రోజుల్లో ప్రజలేతగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు అల్లప్ప తిరుపతి, భాజా వెంకటేష్, కన్నం భాను చందర్, చెరుకు పైడి, జనగాం లింగయ్య, మంద మొగిలి కుమారస్వామి, జి.అఖిల్ వర్మ, పొన్నం రజిత, నూనె కనకలక్ష్మి, కుమారి, రాజేశ్వరమ్మ, ఆర్కెటి లక్ష్మి తదితరులున్నారు.




# మండల యాదవ సంఘం అధ్యక్షుడుగా గోగు మల్లేశం యాదవ్...

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండలం యాదవ సంఘం ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. మండల యాదవ సంఘం అధ్యక్ష స్థానానికి గోగు మల్లేశం యాదవ్ నామినేషన్ వేయగా నామినేషన్ వేయగా ఎవరూ వేయకపోవడంతో ఏకగ్రీవంగా అధ్యక్ష స్థానానికి ఎన్నికయ్యారు. మండల ప్రధాన కార్యదర్శిగా మందాటి తిరుపతి యాదవ్, గౌరవ అధ్యక్షుడిగా బండి దేవేందర్ యాదవ్లు ఎన్నుకోబడ్డారు. మిగతా కార్యవర్గాన్ని ఈ నెల 30వ తేదీన ప్రకటించి, ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందని జిల్లా అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్, జెగ్గాని మల్లేశం యాదవ్లు తెలిపారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన యాదవ సంఘం మండల అధ్యక్షుడు గోగు మల్లేశం యాదవ్ మాట్లాడుతూ మండల యాదవ సంఘం అధ్యక్షుడుగా ఎన్నుకున్న జిల్లా, మండల యాదవ సంఘం సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు. కుల సంఘం అభివృద్ధికి, బలోపేతానికి కృషిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి అంబటి సంతోష్ యాదవ్, జిల్లా యాదవ సంఘం నాయకులు గోట్ల ఐలయ్య యాదవ్, మండల యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా తయారు చేస్తే కఠిన చర్యలు..

## -గుడుంబా స్థావరాల పై పోలీసుల దాడులు
## -బెల్లం పానకం ధ్వంసం, కేసులు నమోదు
## -చందుర్తి సీఐ కిరణ్కుమార్

కోనరావుపేట,ప్రభాతవార్త

గుడుంబా తయారీ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చందుర్తి సీఐ కిరణ్కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం కోనరావుపేట మండలం గోవిందరావుపేట తండా గ్రామంలో పోలీస్ల తనిఖీలో భాగంగా అజ్మీర రమేష్, అజ్మీరా సంతోష్ల దగ్గర గుడుంబా తయారీకి సంబంధించిన బెల్లం పానకం లభించింది. దానిని ధ్వంసం చేసిన అనంతరం సీఐ కిరణ్కుమార్ మాట్లాడుతూ చట్టవ్యతిరేకంగా ఎలాంటి అనుమతులు లేకుండా గుడుంబా తయారి చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. గుడుంబా తయారీకి బదులుగా ఉపాధి మార్గాలు చాలా ఉన్నాయని, వాటి పై దృష్టి సారించాలన్నారు. గుడుంబా తయారీతో కేసుల పాలై, జైలుకు వెళ్లకుండా ఇతర మార్గాల ద్వారా జీవనం సాగించాలన్నారు.అనంతరం గుడుంబా తయారీదారులను తహసీల్దార్ రవికాంత్ ఎదుట బైండోవర్ చేశారు. ఈదాడుల్లో ఎస్సైలు రమాకాంత్,ప్రభాకర్,సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదిష్టానం ఆదేశాలు దిక్కరిస్తే చర్యలు తప్పవు..

## -మల్కపేటలో బీఆర్ఎస్ పేరిట పెట్టె సభకు సంబంధం లేదు


కోనరావుపేట,ప్రభాతవార్త

ఆదిష్టానం అనుమతులు లేకుండా, ఆదేశాలు పొందకుండా బీఆర్ఎస్ పార్టీ పేరిట నిర్వహించే సభలకు కార్యకర్తలు ఎవరూ కూడా హాజరు కావద్దని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య పేర్కొన్నారు. శుక్రవారం కోనరావుపేట మండల కేంద్రంలో విలేకర్లతో మాట్లాడుతూ శనివారం ధర్మారం గ్రామంలో బీఆర్ఎస్ యువజన కమిటీ పేరిట సభను నిర్వహించేందుకు కొందరు ఏర్పాట్లు చేశారని, ఆ సభకు అదిష్టానం నుంచి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదన్నారు. కొందరు కావాలని ఇలాంటి సభలు, సమావేశాలు నిర్వహించి, పార్టీని ఆబాసు పాలు చేసేందుకు కుట్రలు చేస్తున్నారని అన్నారు. వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ చెన్నమనేని రమేష్బాబు అనుమతి, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మండలాధ్యక్షుడిగా నా అనుమతి తీసుకోకుండా కొందరు ఇలాంటి పనులు పాల్పడుతున్నారని, దీనిని పార్టీ కార్యకర్తలు, నాయకులు,ప్రజాప్రతినిధులు, మహిళలు, అభిమానులు, మేధావులు ఆలోచించాలన్నారు. అనుమతి లేని సభకు ఎవరూ కూడా వెళ్లవద్దన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ఈ కార్యక్రమానికి ఎలాంటి సంబంధం లేదన్నారు.అనుమతులు లేకుండా సభను నిర్వహిస్తున్నా వారి పై అధిష్టానం దృష్టికి తీసుకెళ్లుతామన్నారు. కొంత కాలంగా కొంత మంది పనికట్టుగోని తమ బీఆర్ఎస్ పార్టీతో పాటు నాయకుల పై దుష్ప్రచారం చేస్తున్నారని, వారి వైఖరి మార్చుకోవాలని లేకుంటే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని మల్యాల దేవయ్య అన్నారు. ఆయన వెంట మండల బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# రైతులకు న్యాయం చేయాలి...

## - సర్పంచ్ చిలుక అంజిబాబు

చందుర్తి, ప్రభాతవార్త :



ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యం రైతులకు న్యాయం చేయాలని మూడపల్లి సర్పంచి చిలుక అంజిబాబు అన్నారు. శుక్రవారం వేములవాడ శాసన సభ్యులు చెన్నమనేని రమేష్బాబును కలిసి రైతు సమస్యలను వివరించారు. చందుర్తి మండలం మూడపల్లి రైతులను మిల్లర్లు అధికంగా ధాన్యం తీసుకొని మోసం చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే రమేష్బాబు దృష్టికి తీసుకెళ్లారు. అలాగే అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ కు కూడా రైతుల సమస్యలను వివరించారు. మిల్లర్లతో మాట్లాడి రైతులకు న్యాయం చేస్తామని ఎమ్మెల్యే రమేష్బాబు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిలుక అంజిబాబు, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు బొప్ప వెంకన్న, రైతులు ఉన్నారు.

# జోగాపూర్లో బిజెపి ఇంటింటా ప్రచారం

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో మహజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అల్లాడి రమేష్ శుక్రవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పిలుపు మేరకు జోగాపూర్ గ్రామంలోని బూత్ అధ్యక్షులు యూత్ కార్యకర్తలతో కలిసి ఇంటింటికి బిజెపి కార్యక్రమం నిర్వహించి నరేంద్ర మోదీ తొమ్మిది సంవత్సరాల సుపరిపాలన గురించి, కేంద్ర ప్రభుత్వం పేదల కోసం ప్రవేశపెట్టిన పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అయోధ్య పర్శరాములు, తుప్పటి పర్శరాములు, బిల్లా నరేష్, పల్లి ప్రశాంత్, గడ్డం శ్రీకాంత్, మామిడి సురేష్, మిట్టపల్లి భూమ్రెడ్డి, వట్టెంల రాజు, శ్రీకాంత్, నాగం ఎల్లయ్య, మొగిలి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి బిజెపి నేతల ప్రచారం...

తంగళపల్లి, ప్రభాతవార్త :



మహజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సారంపల్లి గ్రామంలో బిజెపి నేతలు ఇంటింటి ప్రచారం చేపట్టారు. ప్రధాని మోదీ 9 ఏళ్ల పాలనలో సాధించిన ప్రగతిని, చేపట్టిన అభివృద్ధి పనులను సంక్షేమ పథకాలపై ఇంటింటికి తిరిగి ప్రజలకు కరపత్రాలు పంచుతూ 9090902024 కు మిస్డ్ కాల్ ఇప్పించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షుడు గుగ్గిళ్ల రాము, శక్తి కేంద్రం ఇంచార్జి బీజేవైయం మండల అధ్యక్షుడు కోల ఆంజనేయులు, బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడు రాధ వినయ్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు సిరిసిల్ల వంశీ, బరిగెల రాజు, తోకల కర్నాకర్, వంగపల్లి శ్రీను, కోలా ఆదిత్య, వంగపల్లి మణితేజ, గుగ్గిళ్ళ సంజీవ్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడిగా వీసం సుందర్

మర్రిగూడ, జూన్ 23 ప్రభాతవార్త



మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా వీసం సుందర్ను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు ఆదిమల్ల శంకర్ శుక్రవారం నియామక ఉత్తర్వులను అందజేసినట్లు సుందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో పార్టీ అభివృద్ధి, బలోపేతానికి తన శాయశక్తులా కృషి చేస్తానని, రానున్న ఎన్నికల్లో నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపుకు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు, మండల కాంగ్రెస్ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# భగవంతుడి కృపతోనే మానవ జన్మ లభిస్తుంది

**- శృంగేరి పీఠాధిపతి శ్రీ భారతి తీర్థ స్వామిజీ**

**ధర్మపురి,ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూ దేవుడి పట్ల భక్తి భావం కలిగి ఉండాలని, భగవంతుడి కృపవల్లే మానవజన్మ లభిస్తుందని శృంగేరి పీఠాధిపతి శ్రీ భారతి తీర్థ స్వామీజి అన్నారు. ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయాన్ని పీఠాధిపతి శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయం వద్దకు స్వామీజీ రాగానే అర్చకులు, వేద పండితులు అధికారులు, ఆలయంలోకి పూర్ణకుంభ స్వాగతంతో ఘనంగా స్వాగతం పలికారు. దేవాలయంలోని అన్ని ఆలయాలను దర్శించుకున్న అనంతరం స్థానిక శేషప్ప కళావేదికపై పీఠాధిపతి ఆసీనులు కాగా పలువురు భక్తులు స్వామీజికి పండ్లు అందించగా, అర్చకులు స్వామివారి చిత్రపటంతో పాటు శేష వస్త్రాన్ని ప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి మాట్లాడుతూ ధర్మపురి లక్ష్మినరసింహస్వామి ఆలయాన్ని దర్శించుకోవడం అదృష్టంగా భావించాలని, స్వయంభూ వెలిసిన స్వామివారిని దర్శించుకుంటే ఎంతో పుణ్యం లభిస్తుందని అన్నారు. హింధూ ధర్మాన్ని రక్షించేందుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని సూచించారు. భగవంతుని నమ్మకున్న వారు మనశ్శాంతితో ఉండారని, ప్రతి ఒక్కరిలో భక్తి భావం మనస్ఫూర్తిగా కలిగి ఉండాలని, దేవుని సేవ చేయడం కోసమే మానవ



జన్మ లభించిందని అలాంటి జన్మను సార్థకత చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామన్న, ఆలయ ఈవో శ్రీనివాస్, దేవస్థానం అభివృద్ధి కమిటీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా ఒలంపిక్ డే రన్-2023

**- యువతను క్రీడల్లో ప్రోత్సహించడమే ఈ రన్ ముఖ్య ఉద్దేశం**

**- జిల్లా అదనపు కలెక్టర్ మంద మకరంద్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** యువతను క్రీడల్లో పాల్గొనేలా ప్రోత్సహించడమే ఈ రన్ ముఖ్య ఉద్దేశం అని జిల్లా అదనపు కలెక్టర్ మంద మకరంద్ అన్నారు. ఈ మేరకు జగిత్యాల పట్టణంలో యువజన సర్వీసులు, క్రీడల శాఖ, ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒలంపిక్ డే రన్-2023 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణంతో పాటు జిల్లాలోని విద్యార్థిని, విద్యార్థులు, యువకులు, మహిళలు, పిఈటిలు, క్రీడా సంఘాల బాద్యులు పాల్గొనగా వారిని ఉద్దేశించి జిల్లా అదనపు కలెక్టర్ మంద మకరంద్ మాట్లాడుతూ ఒలంపిక్ డే రన్ అనేది అందరినీ క్రీడల్లో పాల్గొనేలా ప్రోత్సహించడమే అంతర్జాతీయ ఒలంపిక్ అసోసియేషన్ ముఖ్య ఉద్దేశం అని, ప్రతి సంవత్సరం జూన్ 23న నిర్వహించే ఒలంపిక్ డే రన్‌ని జిల్లాలో విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే జిల్లా నుండి పెద్దఎత్తున యువత, విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడల్లోనే కాకుండా అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో కూడా పాల్గొని జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. జిల్లా



యువజన సర్వీసులు, క్రీడా అభివృద్ధి అధికారి డా. భోనగిరి నరేష్ మాట్లాడుతూ జిల్లా ఒలంపిక్ డే రన్ 2023 మాత్రమే కాకుండా జిల్లాలో నిర్వహించే క్రీడా కార్యక్రమాలు ఏవైనా విజయవంతం చేయడానికి డిపార్ట్మెంట్ తరుపున సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ జిల్లా పెటా అధ్యక్షులు పడాల విశ్వప్రసాద్, పిడిలు, పిఈటిలు హరి రామ్, కృష్ణప్రసాద్, రవి, రామ్‌నాయక్, కోటేశ్వరరావు, అజయ్ బాబు, వేణు, గంగాధర్, సుధాకర్, శ్రీనివాస్, శ్రీరామ్, మంగ, ధర్శిక, హరీష్ పాల్గొన్నారు.





# అక్టోబరులో సింగరేణి ఎన్నికలు

**- తాజాగా రాష్ట్ర హైకోర్టు 'స్టే' - ఎన్నికల వేడిపై నీళ్లు చల్లిన వైనం**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్ సంస్థలో కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర హైకోర్టు స్టే ఇచ్చింది. తాజాగా శుక్రవారం ఇచ్చిన ఈ స్టేతో ఇక సింగరేణి సంస్థలో ఇప్పట్లో ఎన్నికలు జరిగే అవకాశాలులేవని కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు భావిస్తున్నారు. సింగరేణి సంస్థలో ఎన్నికల కాలపరిమితి ముగిసిన తరువాతకూడా ఎన్నికలు నిర్వహించడం లేదని, వెంటనే ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర హైకోర్టును ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య ఆశ్రయించారు. దరిమిలా ఏప్రిల్ నెలలో ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర హైకోర్టు సూచించింది. అప్పుడే సింగరేణి యాజమాన్యం ఏప్రిల్, మే, జూన్ నెలలో బొగ్గు డిమాండ్ విపరీతంగా ఉంటుందని, బొగ్గు కొరత ఏర్పడితే విద్యుత్ ఉత్పత్తికి అంతరాయం కలుగుతుందనికోర్టుకు తెలపడంతో కోర్టు కూడా సింగరేణియాజమాన్యం జూన్ నెల నుంచి ఎన్నికల ప్రక్రియను ప్రారంభించాలని సూచించింది. ప్రస్తుత తరుణంలో కూడా ఎన్నికల నిర్వహణకు ఇబ్బందులు ఉన్నాయనే అభ్యర్థనను పరిగణలోకి తీసుకొని అక్టోబర్ నెలలో ఎన్నికల ప్రక్రియ ప్రారంభించాలని శుక్రవారం నిర్ణయం తీసుకుంది. కాగా అక్టోబం నెల ఆ ప్రాంతంలో రాష్ట్రంలో సాధారణ ఎన్నికలు వచ్చే అవకాశాలు ఉన్నందున తిరిగి సింగరేణిలోఎన్నికలు 2024 ఏప్రిల్ నెల తరువాత ఎన్నికలు జరిగే అవకాశాలు ఉన్నాయని కార్మికులు భావిస్తున్నారు. దీంతో సింగరేణిలో ఎన్నికల వాతావరణంపై నీళ్లు చల్లినట్లయిందని పలువురు కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు అభిప్రాయ పడుతున్నారు.

# దేవాలయ భూమి ఐదు ఎకరాలు అన్యక్రాంతమైనట్లు గుర్తించిన సర్వేయర్లు

**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలోని శ్రీ రాజగోపాల స్వామి దేవాలయం, ఓదెల గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం, శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం అలాగే శ్రీ శంభులింగేశ్వర స్వామి దేవాలయం యొక్క ఆయా గ్రామా శివారులలో గల ఎకరం 35 - 04 గుంటల భూమికి దేవాదాయ ధర్మదాయ శాఖ వరంగల్ జోన్ సర్వేయర్ పసునూరి అనిల్ కుమార్ ఓదెల మండల సర్వేయర్ మంజుల సంయుక్తంగా సర్వే నిర్వహించి సుమారు ఎకరం 5 గుంటల అన్యాక్రాంతమైన భూమిని వెలికి తీసి ఇట్టి భూములకు హద్దులు నిర్ణయించి హద్దురాళ్ళు వేశామని శ్రీ మల్లిఖార్జున స్వామి దేవస్థానం కార్యానిర్వహణ అధికారి బి. సదయ్య తెలిపారు. ఈ సర్వేలో పాల్గొన్న వారు పోత్కపల్లి సర్పంచ్ ఆళ్ళ రాజిరెడ్డి, ఓదెల సర్పంచ్ ఆకుల ఉదయాదేవి, ఆకుల మహేందర్, జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమారస్వామి, దేవాలయ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.



# నుస్తూలాపూర్ గ్రామ పంచాయతీకి ఐఎస్ఓ 9001 సర్టిఫికెట్

**మంత్రి గంగుల కమలాకర్ చేతుల మీదుగా సర్టిఫికెట్ అందుకున్న సర్పంచ్ రావుల రమేష్**




**తిమ్మాపూర్:** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామ పంచాయతీ కి ఐఎస్ ఓ 9001 సర్టిపికెట్ సాధించింది. అబివృద్ధిలో నుస్తులాపూర్ గ్రామపంచాయతీ అత్యున్నత ప్రమాణాలు పాటిస్తున్నందుకు గ్రామ పంచాయతీ ఐఎస్ఓ 9001సర్టిఫికెట్ పొందింది రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ చేతుల మీదుగా సర్పంచ్ రావుల రమేష్ అందుకున్నారు. కరీంనగర్ జిల్లా నుండి ఐఎస్ఓ 9001 సర్టిఫికెట్ పొందిన గ్రామ పంచాయతీగా నుస్తులాపూర్ స్దానం సంపాదించింది. పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అబ్రివృద్ధి శాఖ ఆద్వర్యంలో రాష్ట్రంలో అభివృద్ధిలో అత్యున్నత ప్రమాణాలు పాటిస్తున్న గ్రామ పంచాయతీగా సర్టిఫికెట్ సాదించి, తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కరీంనగర్ జిల్లా పరిషత్ కార్యాలయంలో మంత్రి గంగుల కమలాకర్ చేతుల మీదుగా సర్టిఫికెట్‌ను సర్పంచ్ రావుల రమేష్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ జి.వి రామకృష్ణ రావు, జిల్లా కలెక్టర్ ఆర్.వి కర్ణన్, జడ్పీ చైర్మన్ కనుమల్ల విజయ, యంపీపీ కేతిరెడ్డి వనితా దేవేందర్ రెడ్డి, యంపీడిఓ రవిందర్ రెడ్డి. ఉపసర్పంచ్ బేతి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్జీ త్రీ జీఎం



**రామగిరి-ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ గారిని ఆర్జీత్రీ ఏరియా జనరల్ మేనేజరుగా నూతనంగా పదవి భాద్యతలను చేపట్టిన ఎన్.సుధాకర్ రావు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. వారికి పుష్పగుచ్ఛాన్ని అందజేసి పరిచయం చేసుకున్నారు. ఈ సంధర్భంగా ఆర్జీత్రీ ఏరియాలో గనుల విస్తరణ కోసం రెవెన్యూ పరంగా ఉన్న పనులకు వారి సహాయ సహకారాలను అందించాలని జీఎం కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఎస్టేట్స్ అదికారి కె.ఐలయ్య, సెక్యూరిటి అదికారి పాల్గొన్నారు.

# నూకపల్లిలో హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌ను పరిశీలించిన డిఎంహెచ్ఓ

**మల్యాల, ప్రభాత వార్త** మల్యాల మండలం నూకపల్లిలోని ఆరోగ్య ఉప కేంద్రంలో గల హెల్త్ వెల్‌నెస్ సెంటర్ ను శుక్రవారం జిల్లా వైద్యాధికారి శ్రీధర్ సందర్శించారు. ఈ సందర్భంగా హెల్త్ వెల్‌నెస్ సెంటర్ ద్వారా ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు అందించేందుకు గాను సబ్ సెంటర్ లో అన్ని వసతులు కల్పించాలని, ఇందుకోసం మండలంలోని నూకపల్లి సబ్ సెంటర్ ను ఎంపిక చేసేందుకు గాను ఆయన ఇక్కడ ఉన్న వసతులను పరిశీలించారు. త్వరలోనే సెంట్రల్ టీం ఎంక్వాస్ సందర్శించే అవకాశం ఉన్నందున సబ్ సెంటర్ లో తగిన వసతులపై ఆరా తీశారు. ఎంపికైనా సెంటర్ కు ప్రత్యేక నిధులు సమకూర్చి రోగులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకుగాను ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి శ్రీనివాస్, పిహెచ్‌సి వైద్యాధికారి మౌనిక, హెల్త్ సూపర్‌వైజర్ సునంద, ఏఎన్ఎం శకుంతల, కవిత, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

